


నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ఎన్టీఆర్ కృష్ణా
బుధవారం 27 ఆగస్టు 2025 పేజీలు 8

# మట్టి గణపతే.. మహా గణపతి..7,730 ప్రతిమలతో ప్రపంచ రికార్డు..

- పీసీబీతో కలిసి కదిలి కొత్త రికార్డు సొంతం చేసుకున్న ఎన్టీఆర్ జిల్లా
- పర్యావరణ హిత గణేష్ చతుర్థిపై జన జాగృతికి వినూత్న మార్గం
- ప్రతిఒక్కరికీ పర్యావరణంపై బాధ్యతను తెలియజెప్పేందుకు దోహదం
- వినాయక చవితి అంటేనే పర్యావరణ ఉత్సవం
- గణేష్ ఉత్సవాల్లో ప్రతి అంశానికీ ఒక విశిష్టత ఉంది
- సంస్కృతి సంప్రదాయాలకు విలువనిస్తూ పర్యావరణహితంగా పండగలు జరుపుకోవాలి
- మండపాల ఏర్పాటుకు ఉచితంగా అనుమతులు, ఉచిత కరెంట్
- రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి, జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి సత్యకుమార్ యాదవ్



**ఎన్టీఆర్ జిల్లా, ఆగస్టు 26, మేజర్ న్యూస్ :** ఆరోగ్య ఆంధ్ర లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన యోగాంధ్ర మాసోత్సవాల్లో రెండు ప్రపంచ రికార్డులు సొంతం చేసుకున్న ఎన్టీఆర్ జిల్లా కొత్త ఉత్సాహంతో ముందుకు కదిలి పర్యావరణహిత గణేష్ చతుర్థిని జరుపుకునేలా ప్రజలను ప్రోత్సహించేందుకు సరికొత్త ప్రపంచ రికార్డును సొంతం చేసుకుంది. అయిదువేల పర్యావరణహిత మట్టి ప్రతిమల తయారీని లక్ష్యంగా నిర్దేశించుకోగా 7,730 ప్రతిమల తయారీతో రికార్డును కైవసం చేసుకుంది. గతంలో మహారాష్ట్రలో 4,464 ఎకోఫ్రెండ్లీ వినాయక ప్రతిమలతో రికార్డు నమోదు కాగా.. మంగళవారం జిల్లా అధికార యంత్రాంగం, విజయవాడ నగరపాలక సంస్థ, రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి సంయుక్త ఆధ్వర్యంలో చేసిన ప్రయత్నం కొత్త రికార్డును లిఖించినట్లు వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ (డబ్ల్యూబీఆర్-లండన్) భారత దక్షిణాది జాయింట్ సెక్రటరీ డా. యు.ఇలియాజర్ ప్రకటించారు. ఈ రికార్డు సాధనకు కృషిచేసిన ప్రతిఒక్కరికీ అభినందనలు తెలియజేస్తున్నట్లు పేర్కొని రికార్డు సాధించినందుకు సర్టిఫికెట్‌ను, పతకాన్ని కలెక్టర్ డా. జి.లక్ష్మీశకు అందజేశారు. మెగా ఈవెంట్ సందర్భంగా జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ విద్యార్థులకు చిన్నప్పటి నుంచే పర్యావరణంపట్ల బాధ్యతను గుర్తుచేసేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందన్నారు. గణేష్ ఉత్సవాల్లో ప్రతి అంశానికీ ఓ ప్రత్యేకత ఉందని.. ప్రజలు ఒకవైపు సంస్కృతి మిగతా 2లో

## రైతుల సంక్షేమమే లక్ష్యంగా..

# ముందుకు సాగుతున్నాం



- కూటమి నాయకులు
- ఘనంగా కొతవరం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం
- బాధ్యతలు చేపట్టిన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే రాము, ఎంపీ బాలసౌరి, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ రాజకీయ ప్రముఖులు 2

# సులభతర వాణిజ్యంపై సంపూర్ణ అవగాహన కలిగించాలి



## జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** జిల్లాలోని వ్యాపారవేత్తలకు సులభతర వాణిజ్యంపై జరిగే సర్వే గురించి సంపూర్ణ అవగాహన కలిగించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. మంగళవారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ నగరంలోని కలెక్టరేట్ మీకోసం సమావేశ మందిరంలో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, వ్యాపారవేత్తలకు సులభతర వాణిజ్యంపై కార్యశాల నిర్వహించి కేంద్ర ప్రభుత్వం మిగతా 2లో...



# రైతులకు సకాలంలో సేవలు అందించండి

## మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ సభ్యులకు ఎంపీ బాలశౌరి సూచన

**పామర్రు ఆగస్టు 26 మేజర్ న్యూస్ :** రైతులకు సకాలంలో సేవలు అందించడం ద్వారా వారి మన్ననలు పొందాలని పామర్రు వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ సభ్యులకు మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి విజ్ఞప్తి చేశారు. పామర్రులోని మార్కెట్ కమిటీ ఆవరణలో నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతులకు అందిస్తున్న అన్ని సంక్షేమ పథకాలను రైతులకు చేర్చడంలో మార్కెట్ కమిటీ ప్రధాన పాత్ర వహించాల్సి ఉందన్నారు. ఎప్పటికప్పుడు రైతులకు కావలసిన అన్ని అవసరాలను తీర్చడంలో పాలకవర్గ సభ్యులు రాజకీయాల కతీతంగా ప్రతి ఒక్క రైతుకు సహకరించే విధంగా కృషి చేయాలన్నారు. పామరు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా మాట్లాడుతూ పార్టీకి కష్టించి పనిచేసిన వారికి పదవులు లభిస్తాయనేందుకు చైర్మన్ గా ఎంపికైన జన్ను శోభనబాబు నిదర్శనమని పేర్కొన్నారు. దీర్ఘకాలంగా పార్టీకి సేవలందిస్తూ ఉన్న శోభనబాబును 2014లో ఈ పదవి వరించాల్సి ఉందని, అనివార్య కారణాల వలన అప్పట్లో ఈ పదవి ఆయనకు రాలేదన్నారు. మిగతా 2లో...

(మొదటిపేజీ తరువాయి)

## సులభతర వాణిజ్యంపై సంపూర్ణ అవగాహన కలిగించాలి

నిర్వహించే డిపిఐఐటి అవుట్ రీచ్ సర్వే గురించి అందరికీ అర్థమయ్యే రీతిలో పి పి టి ద్వారా లోతుగా వివరించారు, అనంతరం జిల్లా ఎగుమతులు ప్రోత్సాహక మండలి సమావేశం నిర్వహించి పరిశ్రమలకు పలు రాయితీలు మంజూరు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పరిశ్రమలు అంతర్గత వ్యాపారాల ప్రోత్సాహక శాఖ ( డిపిఐఐటి )ద్వారా వ్యాపార సంస్కరణల కార్యాచరణ ప్రణాళిక బి ఆర్ ఏ పి కింద పరిశ్రమలు నెలకొల్పిన వ్యాపారవేత్తలతో నేరుగా సర్వే చేస్తుందన్నారు. జిల్లాలో 21 ప్రభుత్వ శాఖలు 2,150 సేవలు అందిస్తున్నాయన్నారు. అందులో ఇప్పటివరకు ఔట్రీచ్ పై సంబంధిత వినియోగదారులు 2,089 మందికి అవగాహన కలిగించారన్నారు. మిగిలిన వారిలో ముఖ్యంగా మచిలీపట్నం, పెడన, వైయస్సార్ తాడిగడప, గుడివాడ మున్సిపాలిటీల పరిధిలో ఉన్న వ్యాపారవేత్తలకు ఇంకా అవగాహన కలిగించాల్సి ఉందన్నారు. ముఖ్యంగా ఆయా ప్రభుత్వ శాఖలు సంబంధిత వ్యాపారవేత్తలకు అందిస్తున్న సేవలు ఎలా అందిస్తున్నారు అనే విషయం పైన ఒక ప్రశ్నావళి, సమాధానాలు రూపొందించి వ్యాపారవేత్తలు అందరికీ పంపించాలని అందులో ఏమైనా అనుమానాలు ఉన్న వెంటనే సంప్రదించాలని కోరాలన్నారు. ఈ సర్వే ఆధారంగా జిల్లా ర్యాంకు తద్వారా రాష్ట్ర ర్యాంక్ నిర్ణయించబడతాయన్నారు. ఇప్పటివరకు రాష్ట్రం సులభతర వాణిజ్యంలో దేశంలో అగ్రస్థానంలో ఉందన్నారు. ఆ స్థానాన్ని నిలబెట్టుకునే విధంగా ప్రతి ఒక్క అధికారి కృషి చేయాలన్నారు. ముఖ్యంగా ప్రభుత్వం పరిశ్రమల పాలసీని అమలు విధానానికి 30 శాతం, సర్వే ద్వారా ప్రజల అభిప్రాయాలపై 70% ర్యాంకింగ్ ఉంటుందన్నారు. లబ్ధిదారులైన వ్యాపారవేత్తలకు అన్ని విధాల ఓపికతో అవగాహన కలిగించి సానుకూలంగా స్పందించేలాగా చొరవ చూపాలన్నారు. నిజానికి వ్యాపారవేత్తలకు మన రాష్ట్రంలో ఉన్న సౌకర్యాలు మరే రాష్ట్రంలోనూ లేవన్నారు. ప్రభుత్వ విధానమైన ఏకగవాక్ష పద్ధతిలో ఒకే చోట వ్యాపారవేత్తలకు అన్ని రకాల అనుమతులు వచ్చే విధంగా జిల్లా యంత్రాంగం పనిచేస్తుందన్నారు. జిల్లాలోని సూక్ష్మ చిన్న మధ్యతరహా పరిశ్రమలకు ఎంఎస్ఎం. ఈ సంబంధించి మొత్తం 20 పరిశ్రమలకు 3 కోట్ల 30 లక్షల పెట్టుబడి రాయితీ, తిరిగి చెల్లింపు వడ్డీ రాయితీ, అమ్మకం పన్ను రాయితీ, స్టాంప్ డ్యూటీ చార్జీల కింద కమిటీ మంజూరు చేసింది. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ ఆర్ వెంకట్రావు, కే పి ఎం జి కన్సల్టెంట్ సౌమి, కార్మిక శాఖ ఇన్చార్జి డిసి ధనలక్ష్మి, అగ్నిమాపక అధికారి ఏసురత్నం, మచిలీపట్నం, తాడిగడప మున్సిపల్ కమిషనర్లు బాపిరాజు, నజీర్, జిల్లా రిజిస్ట్రార్ గోపాలకృష్ణ తదితర అధికారులు, పలువురు వ్యాపారవేత్తలు పాల్గొన్నారు.

## రైతులకు సకాలంలో సేవలు అందించండి

దశాబ్ద కాలం పాటు సుదీర్ఘ నిరీక్షణ అనంతరం ఆయనకు ఈ పదవి లభించిందన్నారు. అయినప్పటికీ ఆయన పార్టీకి తన విస్తృత సేవలను అందిస్తూనే ఉన్నారని పేర్కొన్నారు. నూతన పాలకవర్గ సభ్యులు తమ పరిధిలో రైతులకు సేవలు అందించటం ద్వారా మార్కెట్ కమిటీ ఖ్యాతిని ఇనుమడింప చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యులు, జాతీయ ప్రధాన కార్యదర్శి వర్ల రామయ్య, ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్, కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొనకళ్ళ నారాయణరావు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి, కృష్ణా డెల్టా ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ వల్లూరుపల్లి గణేష్, పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొనకళ్ళ జగన్నాథ రావు (బుల్లయ్య), కృష్ణాజిల్లా తెలుగు యువత అధ్యక్షుడు దండమూడి చౌదరి, జనసేన పార్టీ పామర్రు నియోజకవర్గ ఇన్చార్జి తాడిశెట్టి నరేష్, మండలాల పార్టీ అధ్యక్షులు కుదరవల్లి ప్రవీణ్ చంద్ర, లింగమనేని రామలింగేశ్వరరావు, రాజులపాటి శ్రీనివాసరావు, చలసాని రమేష్ చౌదరి, వీరపనేని శివరాం ప్రసాద్, పామర్రు డిస్ట్రిబ్యూటర్ కమిటీ చైర్మన్ కొసరాజు వెంకటేశ్వరరావు లతోపాటు పెద్ద సంఖ్యలో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు. తొలుత ఎమ్మెల్యే కుమార్ రాజా నూతన పాలకవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. కమిటీ చైర్మన్ గా జన్ను శోభనబాబు, ఉపాధ్యక్షునిగా చిలకా ఆంజనేయులు, పాలకవర్గ సభ్యులుగా గొరిపర్తి వీర నాగేశ్వరరావు, కనుమూరు రజని, సజ్జా వెంకట నాగలక్ష్మి, ఆరుమళ్ళఅనిత, చొప్పకట్ల పల్లవి, యర్రంశెట్టి దేవి రమణి, మాచవరపు గంగాభవాని, దోనె జయమ్మ, ఉమ్మడి సుబ్రహ్మణ్యేశ్వర రావు, దేవబోయిన వెంకటనారాయణ, ముదునూరు కమల కుమారి, నూకారపు వీరాంజనేయులు, వేముల చెన్నకేశవరావు లతో ఎమ్మెల్యే కుమార్ రాజా ప్రమాణ స్వీకారం చేయించారు. సభా కార్యక్రమానికి ముందుగా పలువురు చిన్నారులు చేసిన నాట్ర ప్రదర్శనలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా నృత్యం చేసిన చిన్నారులను అతిథులు అభినందించారు. ముందుగా ఎమ్మెల్యే కుమార్ రాజా, నూతన చైర్మన్ శోభన్ బాబు, పాలకవర్గ సభ్యులు భారీ ర్యాలీతో సభ ప్రాంగణానికి వచ్చారు.

## మట్టి గణపతే.. మహా గణపతి..7,730 ప్రతిమలతో ప్రపంచ రికార్డు..



(మొదటిపేజీ తరువాయి)

సంప్రదాయాలను కాపాడుకుంటూనే మరోవైపు పండగలను పర్యావరణహితంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. మండపాల ఏర్పాటుకు ఉచితంగా అనుమతులతో పాటు ఉచితంగా కరెంటును రాష్ట్ర ప్రభుత్వం అందజేయడం జరుగుతోందని.. ఇందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, మంత్రి లోకేశ్‌కు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఉత్సవ కమిటీలు, మండపాల నిర్వాహకులు పండగ పవిత్రతను కాపాడుకుంటూ కార్యక్రమాలు నిర్వహించాలని.. ఇందుకు స్వీయ క్రమశిక్షణ అవసరమని సూచించారు. గణేష్ విగ్రహాల తయారీకి ప్లాస్టర్ ఆఫ్ పారిస్, రసాయన రంగులు ఉపయోగించడం వల్ల ప్రకృతి వనరులు కాలుష్యానికి గురవుతాయని.. కేన్సర్ కేసులు పెరగడానికి కాలుష్యం కూడా కారణమని పేర్కొన్నారు. ఓ గొప్ప అంశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు చేసిన వినూత్న ప్రయత్నం రికార్డు సాధనకు తోడ్పడిందని.. ఇందుకు జిల్లా అధికార యంత్రాంగానికి అభినందనలు తెలియజేస్తున్నట్లు మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ విజయవాడ అంటేనే వైబ్రెంట్ నగరమని.. చెత్త రహిత నగరం కేటగిరీలో నగరానికి సెవెన్ స్టార్ రేటింగ్ లభించిందని.. ప్రజా చైతన్యం, సమష్టి కృషివల్లే ఇది సాధ్యమైందని పేర్కొన్నారు. పర్యావరణ, ఆధ్యాత్మిక శోభతో వినాయక చవితి ఉత్సవాలను జరుపుకుందామని.. మండపాల వద్ద స్వచ్ఛతకు ప్రాధాన్యమివ్వాలని సూచించారు. త్వరలో జరిగే విజయవాడ ఉత్సవ్‌ను ప్రూఫ్ ఆఫ్ కాన్సెప్ట్‌గా ఇతర జిల్లాలకు స్ఫూర్తిదాయకంగా నిలిచేలా నిర్వహించనున్నట్లు వివరించారు. గౌరవ ప్రధాని, గౌరవ ముఖ్యమంత్రి దార్శనికతకు ప్రతిరూపాలైన వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర సాకారంలో ప్రతిఒక్కరం భాగస్వాములమవుదామని పిలుపునిచ్చారు. విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ ఇది పర్యావరణంపట్ల ప్రజల్లో చైతన్యం తెచ్చే ఓ గొప్ప కార్యక్రమమని పేర్కొన్నారు. ప్రతిమల తయారీలో ప్లాస్టర్ ఆఫ్ పారిస్, కృత్రిమ రంగులు వంటి వాటి వినియోగం బాగా తగ్గిందని.. అయితే వీటి వినియోగాన్ని జీరో చేయాల్సిన అవసరముందన్నారు. పర్యావరణ పరిరక్షణపట్ల ప్రతిఒక్కరూ బాధ్యతగా ఉండాల్సిన అవసరముందని.. పర్యావరణ పరిరక్షణతో నగరాన్ని, రాష్ట్రాన్ని, దేశాన్ని కాపాడుకుందామని పేర్కొన్నారు. కాలుష్య నియంత్రణ మండలి ఛైర్మన్ పి.కృష్ణయ్య మాట్లాడుతూ ఇంతమంది ప్రకృతి ప్రేమికులు ఒక్కచోట చేరి పర్యావరణ పరిరక్షణపై ప్రజలను జాగృతం చేయడం ఆనందం కలిగిస్తోందని పేర్కొన్నారు. విశాఖపట్నం, విజయవాడలో వాయు కాలుష్యాన్ని తగ్గించేందుకు సమష్టిగా కృషిచేస్తున్నామని అన్నారు. నగరంలోని ఆటోనగర్‌లో కూడా కాలుష్యాన్ని తగ్గించేందుకు గౌరవ ప్రజాప్రతినిధుల సహకారంతో కృషిచేయనున్నట్లు తెలిపారు. కృష్ణమ్మ కాలుష్యానికి గురికాకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపైనా ఉందన్నారు. చిన్నపిల్లలకు పర్యావరణంపట్ల ఆసక్తిని కలగజేసేందుకు, బాధ్యతను పెంచేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదం చేస్తాయని పేర్కొన్నారు.

**ఇది ఆరంభం మాత్రమే: సరికొత్త మైలురాయి..** జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ మాట్లాడుతూ.. జిల్లాలో పర్యావరణ పరిరక్షణ, స్వచ్ఛతా లక్ష్యాలను చేరుకునేందుకు వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని.. వినాయక చవితి ఉత్సవాల్లో మట్టి ప్రతిమలను పూజించి ప్రకృతి శోభతో ఆధ్యాత్మిక వాతావరణంలో పండగను జరుపుకునేలా ప్రోత్సహించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. 20 పాఠశాలలు, కళాశాలలతో పాటు దాదాపు 20 వరకు వివిధ అసోసియేషన్ల భాగస్వామ్యంతో కాలుష్య నియంత్రణ మండలి (పీసీబీ), వీఎంసీ సహకారంతో కార్యక్రమాన్ని విజయవంతం చేసినట్లు వెల్లడించారు. సీడ్ గణేష్.. క్లే గణేష్ ప్రతిమలతో రికార్డును సొంతం చేసుకున్నట్లు తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో భాగస్వాములైన ప్రతిఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. పోలీస్ కమిషనర్ ఎస్‌వీ రాజశేఖరబాబు మాట్లాడుతూ వినాయక మండపాల ఏర్పాటుకు ఎలాంటి రుసుము లేకుండా అనుమతులు మంజూరు చేయడం జరుగుతోందని.. ఇందుకు ప్రత్యేక యాప్ అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. శబ్ద కాలుష్యాన్ని దృష్టిలో ఉంచుకొని పండగ జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ ఎం, విజయవాడ ఆర్డీవో కావూరి చైతన్య, పీసీబీ ఈఈ ఇ.శ్రీనివాసరావు, వీఎంసీ అదనపు కమిషనర్ డా. డి. చంద్రశేఖర్, స్థానిక నేతలు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, విద్యార్థులు, వివిధ శాఖల అధికారులు తదితరులు హాజరయ్యారు.

## రైతుల సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం





**గుడ్లవల్లేరు ఆగస్టు 25 మేజర్ న్యూస్ :** రైతుల సంక్షేమమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందని ఎమ్మెల్యే రాము, ఎంపీ బాలశౌరి, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావులు పేర్కొన్నారు. గుడ్లవల్లేరు మండలం కౌతవరం గ్రామ పిఏసిఎస్ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం సోమవారం రాత్రి ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, మచిలీపట్నం పార్లమెంటు సభ్యులు వల్లభనేని బాలసౌరి, ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకల్ల నారాయణరావు, కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురాం తదితర నాయకులు పాల్గొన్నారు. పిఏసిఎస్ చైర్మన్ వడ్లమూడి యుగంధర్, డైరెక్టర్లుగా పళ్లెం నరసింహారావు, మదిరి బ్రహ్మనాయుడు బాధ్యతలు చేపట్టారు. అనంతరం కూటమి నాయకులు కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలుపుతూ, పూలమాలలతో అభినందించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే రాము, ఎంపీ బాలసౌరి, ఆర్టీసీ చైర్మన్ కొనకల్ల, కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురాం తదితర నాయకులు మాట్లాడుతూ రైతాంగ సంక్షేమానికి కూటమి ప్రభుత్వం చేస్తున్న కృషిని నాయకులు ప్రస్తావించారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నేతృత్వంలోని కూటమి నాయకత్వం అంత పనిచేస్తుందన్నారు. ప్రజా సంక్షేమమే మా అందరి లక్ష్యమని పేర్కొన్నారు. ముఖ్యంగా రైతాంగానికి తామంతా అన్ని విధాలుగా మద్దతుగా ఉంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, జనసేన ఇంచార్జి బూరగడ్డ శ్రీకాంత్, మండల టిడిపి అధ్యక్షులు కొసరాజు బాబయ్య చౌదరి, కూటమి పార్టీల నాయకులు పిన్నమనేని బాబ్జి,సాయన పుష్పావతి, వల్లభనేని బాబురావు,జంగం మోహన్ రావు, కొప్పినేని శేషవేణి, జగన్మోహన్రావు, మల్లిపెద్ది సుబ్రహ్మణ్యం,తోట చిన్నారి, వల్లపనేని వెంకట్రావు, అట్లూరి దిలీప్, పొట్లూరి రవికుమార్, వెనిగళ్ళ నాగేశ్వరరావు, వీరమాచినేని శివప్రసాద్, వల్లపనేని రంగబాబు, పోలవరపు వెంకటరావు, బొప్పన్న శివప్రసాద్, బుర్ర ప్రశాంత్, కాగిత నరేంద్ర, పేర్ని జగన్, కొడాలి రామరాజు, అడుసుమిల్లి శివ రాజేష్, మేక వెంకటేశ్వరరావు, అట్లూరి స్వరూప్, బుర్ర నాగేశ్వరరావు, నిమ్మగడ్డ సత్యసాయి, యార్లగడ్డ సుధారాణి, కొల్లు రమ్య, మాదాల సునీత, గొర్ల శ్రీలక్ష్మి, రాజు, నవాబ్, తుమ పద్మజ, నాగలక్ష్మి, తోట రాధ, పెన్నేరు రమేష్, ఈడే మోహన్, కంచర్ల ప్రకాష్, శశికళ, కొప్పినేని పిచ్చిశ్వరరావు, తూము వెంకటరత్నం, లింగం చిట్టిబాబు, ఏడుకొండలు, కొల్లి నాంజిబాబు, రామారావు, తోట మల్లి, దివ్య చౌదరి, అడపా బాబి, అబ్దుల్ సత్తార్, శివాజీ రెడ్డి, షేక్ జానీ, నరసింహారావు, కాగిత హరిబాబు, పాగోలు అనిల్ కుమార్, కర్రీ వెంకటగిరి, గొర్రె పత్తి సుబ్బారావు, ఇమాన్యుల్, కౌతవరం గ్రామ నాయకులు వడ్లమూడి దేశపతి,యార్లగడ్డ ఎంకన్న, చిట్టి బొమ్మ రాజు, బొల్లా తాతారావు, ఈడే కృష్ణారావు, పామర్తి ప్రసాద్, వంశీకృష్ణ, చందా ప్రసాద్, బొబ్బా శేషు, నాగరాజు, పెద్ద సంఖ్యలో రైతులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగాన్ని దేశంలోనే తొలి స్థానంలో నిలబెడతాం




**గన్నవరం, ఆగస్టు 26, మేజర్ న్యూస్ :** విద్యారంగంలో ప్రభుత్వం చేపడుతున్న సంస్కరణల ద్వారా దేశంలోనే విద్యారంగాన్ని అగ్రస్థానంలో నిలబెడతామని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎన్నికల్లో యువత కు ఇచ్చిన హామీ మేరకు కూటమి ప్రభుత్వం 16,347 టీచర్ పోస్టులతో మెగా డీఎస్సీని అత్యంత పారదర్శకంగా నిర్వహించామని చెప్పారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈ డబ్ల్యూఎస్, దివ్యాంగా అభ్యర్థులకు వయోపరిమితిని సడలించి వారికి అవకాశాలు కల్పించినట్లు తెలిపారు. విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడంతోపాటు విద్యార్థుల సంఖ్యకు సరిపడా ఉపాధ్యాయులు ఉంటేనే విద్యారంగం ముందుకు వెళుతుందని నమ్మిన మంత్రి లోకేష్ ఈ దిశగా చర్యలు చేపట్టినట్లు వివరించారు. ప్రభుత్వ విద్యలో విద్యా ప్రమాణాలు పెంపొందించేందుకు ఎన్నో సంస్కరణలు చేపట్టి ప్రభుత్వ పాఠశాలలకు నూతన వెలుగులు తెస్తున్న లోకేష్ కృషి ని కొనియాడారు. 14 సంవత్సరాల పాటు ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబు నాయుడు తన హయాంలో 13 డిఎస్సీలు నిర్వహించి 1.802 లక్షల ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేసి చరిత్ర సృష్టించారని పేర్కొన్నారు. రాష్ట్ర విభజన అనంతరం ఆర్థిక ఇబ్బందులకు తోడు, ఎన్నో సవాళ్లు ఎదురైనప్పటికీ 2014-19 మధ్య కాలంలో టిడిపి ప్రభుత్వం రెండు డీఎస్సీ లు నిర్వహించి 18 వేల ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేసిన సంగతిని ఈ సందర్భంగా యార్లగడ్డ గుర్తు చేశారు. ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు అధిక శాతం చంద్రబాబు హయాంలో ఉద్యోగాలు పొందిన వారేనని యార్లగడ్డ వివరించారు. రాష్ట్రంలో యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు టిడిపి ప్రభుత్వం ఎల్లప్పుడు ముందంజలో ఉందన్న విషయం గణాంకాలు పరిశీలిస్తే వెల్లడవుతుందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ 14 నెలల కాలంలో కస్తూరి గాంధీ బాలికల విద్యాలయాల్లో 729 నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయడంతో పాటు 90 మంది ఎస్టీ యువతను కొత్తగా ఉపాధ్యాయులుగా నియమించినట్లు చెప్పారు. 700 కోయ భారతి టీచర్ పోస్టులు భర్తీ చేయడమే కాకుండా జూనియర్ కాలేజీల్లో 700 మంది సిబ్బంది సేవలను పునరుద్ధరించినట్లు పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 476 ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 3619 మంది కాంట్రాక్ట్ లెక్చరర్ సేవలను పునరుద్ధరించినట్లు యార్లగడ్డ తెలిపారు. రాష్ట్రంలోని యువత బాగుపడటం ఇష్టం లేని జగన్మోహన్ రెడ్డి మెగా డీఎస్సీను ఆపేందుకు కోర్టుల్లో 24 కేసులు వేయించారని అవన్నీ తట్టుకొని డీఎస్సీ ప్రక్రియ పూర్తి చేసిన ఘనత లోకేష్ కే దక్కుతుందన్నారు. ప్రతి ఏటా డీఎస్సీ నిర్వహిస్తామని అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి చివరి వరకు సాగదీసి 2024 ఎన్నికలకు ముందు 6100 పోస్టులకు డిఎస్సి విడుదల చేసి నిరుద్యోగులను మోసం చేశారని జగన్ వైఖరి పై ధ్వజమెత్తారు. రాష్ట్రం అభివృద్ధి చెందటం, యువత బాగుపడటం జగన్మోహన్ రెడ్డికి సుతరాము ఇష్టం లేదని విమర్శించారు. అనుక్షణం రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకునే విధంగా కుట్రలతో వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్ర అభివృద్ధికి అహర్నిశలు కష్టపడుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కి ప్రతి ఒక్కరు మద్దతుగా నిలవాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంకట్రావు పిలుపునిచ్చారు.



## ఏకత్వా పాఠశాలలో వినాయక చవితి సంబరాలు

**నందిగామ, ఆగస్టు 26, మేజర్ న్యూస్ :** పొన్నవరం గ్రామం లోని ఏకత్వా పాఠశాలలో చిన్నారులు మంగళవారం మధ్యాహ్నం ఎంతో ఘనంగా వినాయక చవితిని కనులవిందుగా జరుపుకున్నారు. పాఠశాల ఫౌండర్స్, డైరెక్టర్స్ అమరనేని మనోజ్, సింధూర దంపతులు చిన్నారులతో కలసి ఘననాధుని విగ్రహాన్ని ప్రతిష్టించారు. అనంతరం డైరెక్టర్ అమరనేని మనోజ్ మాట్లాడుతూ ఏ కార్యక్రమాన్ని ప్రారంభించినా లేదా పూజలు, నోములు, వ్రతాలు చేసినా ఎటువంటి విఘ్నాలు, ఆటంకాలు లేకుండా కొనసాగాలని తొలి పూజను గణనాధునికే చేస్తారు. పార్వతీ తనయుడు అనుగ్రహం పొందితే అన్ని కార్యాలు జయమవుతాయని ప్రగాఢ నమ్మకం. భాద్రపద శుక్లపక్ష చవితి రోజునే వినాయకుడి జననం జరిగిందని, గణాధిపత్యం వచ్చిందనే పలు కథలు ప్రచారంలో ఉన్నాయని, అయితే విఘ్నాధిపతిగా గణనాథుడు పూజలు అందుకుంటున్నాడని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉప ప్రధానోపాధ్యాయులు ఐశ్వర్య సాంబశివన్, కోఆర్డినేటర్ నాగ భవాని, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, చిన్నారులు పాల్గొన్నారు.

## శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానము హుండీ లెక్కింపు



**పెనుగంచిప్రోలు, ఆగస్టు 26, మేజర్ న్యూస్ :** శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానము, పెనుగంచిప్రోలులో మంగళవారము హుండీ లెక్కింపు కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమానికి నటరాజ షణ్ముగం, జిల్లా సహాయ కమిషనర్, ఈవో బొగ్గవరపు రవీంద్రబాబు, విజయవాడ, ధర్మకర్తల మండలి చైర్మన్ జంగాల శ్రీనివాసరావు, సభ్యులు పర్యవేక్షణలో, సేవాదళం పాలక మండలి సభ్యులు శ్రీనివాసరావు, సిబ్బంది హుండీలు తెరచి లెక్కించగా ( 79 రోజుల కాలమునకు)నగదు:- రూ.94,58,457/-.బంగారం: 000-158-000 గ్రాములు,,వెండి: కేజీల 001-180-000 గ్రాములు వచ్చినవి.విదేశీ కరెన్సీ వచ్చియున్నవి.1. యూఎస్ఏ డాలర్స్ 663.2. ఒమన్ ( బైసా అండ్ రైల్) - 200 బైస,3. ఇంగ్లాండ్ (పౌండ్స్- 30)4. -సింగపూర్ (డాలర్స్ 12).5 ఆస్ట్రేలియా డాలర్స్ 15.వచ్చినట్లు ఆలయ ఈవోబిహెచ్ వెంకట సత్య నాగ కిషోర్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

## వివిధ పోటీల్లో కాకతీ అపోలో విద్యార్థుల ప్రతిభ



**నందిగామ, ఆగస్టు 26, మేజర్ న్యూస్:**"చైతన్య దీపిక సంస్థ" వారు "తెలుగు భాషా దినోత్సవం "సందర్భంగా నందిగామ పట్టణ స్థాయిలో నిర్వహించిన, వివిధ పోటీల్లో, 14 పాఠశాలల నుండి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.దీనిలో భాగంగా స్థానిక కాకతీయ అపోలో విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు"పద్య మంజరి"లో 8వ తరగతికి చెందిన, బండి జాహ్నవి ద్వితీయ స్థానం,జూనియర్ వ్యాసరచన విభాగంలో ఏడవ తరగతికి చెందిన నలజాల లాస్య శ్రీ తృతీయ స్థానం, వక్రత్వం విభాగంలో ఏడవ తరగతికి చెందిన హేమచరణ్, తృతీయ స్థానం సాధించారు. పోటీల్లో విజేతలైన వారిని పాఠశాల చైర్మన్ కాపా రవీంద్రనాథ్, ప్రిన్సిపాల్ కాపాభారతి, ప్రధానోపాధ్యాయులు పి.వి.రాఘవులు ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు అభినందించారు.

## పర్యావరణ హితంగా గణేష్ చతుర్ధి జరుపుకుందాం



**గన్నవరం (హనుమాన్ జంక్షన్), ఆగస్టు 26, మేజర్ న్యూస్ :** పర్యావరణానికి హాని చెయ్యని విధంగా సహజంగా లభించే మట్టి విగ్రహాలతో వినాయకుని పూజించి పర్యావరణ పరిరక్షణలో అందరూ భాగస్వాములు కావాలని ప్రముఖ ఆధ్యాత్మికవేత్త నండూరి శర్మ కోరారు. మంగళవారం ఉదయం స్థానిక విజయ వాడ రోడ్లోని పుట్టగుంట సతీష్ ప్రాంగణంలో లయన్స్ క్లబ్ ఆఫ్ హనుమాన్ జంక్షన్ ఆధ్వర్యంలో ఉచితంగా వినాయకుని మట్టి విగ్రహాలు పంపిణీ జరిగింది. ఈ సందర్భంగా శ్రీ అభయాంజనేయ స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ నందిగం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు అందరూ కలిసి రావాలని, మట్టి వినాయకుని పూజించి పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని సూచించారు. బాపులపాడు మండలం రంగయ్య అప్పారావుపేట గ్రామంలో పరుచూరి వైష్ణవి ఫౌండేషన్ సహకారంతో మట్టి వినాయకుని విగ్రహాలు పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమంలో లయన్ అక్కినేని రాఘవేంద్రరావు, మన్నే శ్రీనివాసరావు, ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు నాయకులు అట్లూరి రాజశేఖర్, అక్కినేని శ్రీనివాస ప్రణీంద్ర, నల్లగంచు రామకృష్ణ, మలిశెట్టి సుబ్రహ్మణ్యం, పరుచూరి రామకృష్ణ, ప్రముఖ ఆధ్యాత్మిక కార్యకర్త యడవల్లి పాండు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యకరమైన జీర్ణ వ్యవస్థ కోసం బాదం తినండి



**విజయవాడ మేజర్ న్యూస్ :** ప్రతిరోజూ బాదం తినడం ఆరోగ్యకరమైన జీర్ణ వ్యవస్థ కు మద్దతు ఇవ్వడంలో సహాయపడగలదని రెండు కొత్త సమగ్ర పరిశోధన పత్రాలు ప్రదర్శిస్తున్నాయి. బాదం పప్పులు సంభావ్య ప్రీబయోటిక్స్‌గా పనిచేస్తాయి. ఇది ప్రయోజనకరమైన గట్ బ్యాక్టీరియా పెరుగుదలను ప్రోత్సహించే, ఆరోగ్యకరమైన గట్ మైక్రోబయోమ్‌కు మద్దతు ఇచ్చే ఒక ఆహార వనరు. బాదం తినడం బ్యూటిరేట్ ఉత్పత్తిని పెంచుతుంది. ఇది గట్, గుండె ఆరోగ్యానికి ప్రయోజనం చేకూర్చే ఒక షార్ట్-చైన్ ఫ్యాటీ యాసిడ్. గట్, గుండెను కలిపే ఒక మార్గమైన గట్ హార్ట్ యాక్సిస్‌లో బాదం ముఖ్య పాత్ర పోషించవచ్చు. ఈ అధ్యయనాలపై న్యూట్రిషన్, వెల్నెస్ కన్సల్టెంట్, షీలా కృష్ణస్వామి మాట్లాడుతూ.. "తృణధాన్యాలు, గట్ ఆరోగ్యాన్ని కాపాడుకోవడం, వ్యాధిని నివారించడానికి, ఆరోగ్యకాలాన్ని పొడిగించడానికి కూరగాయలు, పండ్లు, నట్స్ వంటి సరైన ఆహారాలు తినడం చాలా ముఖ్యం. ప్రయోజనకరమైన బ్యాక్టీరియా స్థాయిలను పెంచడం ద్వారా గట్ మైక్రోబయోమ్‌ను మెరుగుపరచడానికి బాదం ఒక ప్రీబయోటిక్‌గా పనిచేయగలదని తాజా అధ్యయనం చూపించడం సంతోషంగా ఉంది" అని పేర్కొన్నారు.

## అగ్ని ప్రమాద నిరోధక అవగాహన కార్యక్రమం



**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** విజయ వాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు అగ్ని ప్రమాదాలను నిరోధించడానికి లోటస్ ల్యాండ్‌మార్క్ ఉన్న డాలీ ఏంజిల్స్ స్కూల్‌ను, బిఆర్‌టిఎస్ రోడ్ ఉన్న హోటల్ కీస్ డిలైట్ ను ఆకస్మిక తనిఖీ చేసారు వి యం సి సిబ్బంది. ఈ కార్యక్రమంలో అగ్ని ప్రమాదం జరగకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన నిరోధక చర్యలు, అగ్ని ప్రమాద నిరోధక పరికరాలను ఉపయోగించు విధానము, అగ్ని ప్రమాదం జరిగినప్పుడు మంటలను ఎలా అర్పాలి, ఎటువంటి పరికరాలను ఉపయోగించాలి, ఫైర్ స్ప్రింక్లర్స్, స్మోక్ డిటెక్టర్స్, ఎక్కడెక్కడ అమర్చాలి, వాటి వలన స్మోక్ అలారం ఎలా వస్తుంది, అగ్ని ప్రమాదం జరగకుండా కాంప్లెక్స్ చుట్టూ ఫైర్ సేఫ్టీ మెజర్స్ ఏమేం ఉండాలి వంటి విషయాలపై వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ మల్యాద్రి, సిబ్బంది పాల్గొన్నారు.

## కృష్ణలో కలిసిన తిరుపతమ్మ



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** కృష్ణానది వరదల కారణంగా పాత ఎడ్లంక గ్రామంలో కొలువై ఉన్న తిరుపతమ్మ తల్లి ఆలయం కృష్ణానదిలో కొట్టుకుపోయింది. కృష్ణా నదికి వరదలు మొదలైనప్పటినుండి కోతకు గురవుతున్న ఆలయ ప్రాంతం మంగళవారం ఒకసారిగా గుడి కృష్ణానదిలో పడి పోయింది. ఆలయంతోపాటు చెంతనే ఉన్న మరో ఇల్లు నదిలో కలిసిపో యింది, తమ ఇల్లు కొట్టుకుపోతుందని తెలిసి ఆ కుటుంబం కొంత కాలం క్రితమే ఇల్లు ఖాళీ చేసారు. ఇలా ప్రతిరోజు పాత ఎడ్లంక లో కొట్టుకుపో తున్న నివాసాల సంఖ్య పెరుగుతూ వస్తుంది. సోమవారం వరకు వరదలో నిలబడి ఉన్న తిరుపతమ్మ ఆలయం మంగళవారం నదిలో కలిసిపోవడంతో నదీ పరివాహ ప్రాంతాల లో నివాసం ఉంటున్న గృహస్తులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు.

## పరిటాల అభయాంజనేయ స్వామి గుడిలో చోరీ





**కంచికచర్ల ఆగస్టు 26 మేజర్ న్యూస్ :** పరిటాల అభయాంజనేయ స్వామి దేవాలయంలో సోమవారం అర్ధరాత్రి చోరీ జరిగింది. అర్ధరాత్రి సమయంలో గుడి తలుపులు పగల గొట్టి దుండగులు లోపలకు ప్రవేశించారు. దుండగులు స్వామి వారి కిరీటం,మకర తోరణం పాదుకల తోపాటు సుమారు 10 కేజీల వెండి, నగదు అపహరించినట్లు తెలిసింది. సమాచారం తెలుసుకున్న నందిగామ రూరల్ సీఐ చవాన్ కంచికచర్ల ఎస్ఐ విశ్వనాథ్ సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. జరిగిన సంఘటన పై విచారణ చేశారు. వేలిముద్ర నిపుణులను పిలిపించి ఆధారాలు సేకరిస్తున్నారు. బోడేపూడి రామారావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక పోలీస్ వారు తెలిపారు.



## ఉచితంగా మట్టి వినాయక విగ్రహ ప్రతిమలు పంపిణీ

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** పద్మావతి మహిళా జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సింగరాజు భారతి ఆధ్వర్యంలో మంగళవారం మట్టి వినాయక విగ్రహ ప్రతిమలను కళాశాల ప్రాంగణంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎకో ఫ్రెండ్లీ గణేశా నినాదంతో ప్రతి ఏటా వినాయక చవితి సందర్భంగా ప్రజలకు మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేస్తున్నట్టు తెలిపారు. ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు పర్యవేక్షణలో ఈ కార్యక్రమం చేపట్టామని ఆమె వెల్లడించారు. మట్టి విగ్రహాల పంపిణీ ను ప్రకృతి ప్రేమికులు అభినందించారు. ఇటువంటి కార్యక్రమాల వలన సమాజంలో పర్యావరణ పరిరక్షణ పై అవగాహన కల్పించడమే తమ ఉద్దేశమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మావతి మహిళా జూనియర్ కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఫ్యాన్లు, గడ్డి కోత మిషన్ వితరణ





**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మచిలీపట్నం నగరపాలక సంస్థ పరిధిలోని 5వ డివిజన్లో జనసేన పార్టీ ఇంచార్జ్ త్రిపురారి తరుణ్ కుమార్ ప్రాథమిక పాఠశాల స్లాబ్ రిపేరు, అంగన్వాడి కేంద్రానికి ఫ్యాన్లతో పాటు సచివాలయానికి గడ్డి కోత మిషన్ తన సొంత నిధులు 30,000 వేలు వెచ్చించి 5వ డివిజన్ లో ప్రాథమిక పాఠశాల అంగనవాడి కేంద్రం సచివాలయానికి వసతులు కల్పించారు.మచిలీపట్నం జనసేన పార్టీ ఇన్చార్జి డిసిఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ చేతుల మీదుగా అంగన్వాడి కేంద్రానికి ఫ్యాన్లు సచివాలయానికి గడ్డి కోత మిషన్ ను అందజేశారు. ఈ సందర్భంగా బండి రామకృష్ణ మాట్లాడుతూ త్రిపురారి తరుణ్ 30 వేల రూపాయలు వెచ్చించి డివిజన్లో ప్రాథమిక పాఠశాల స్లాబ్ రిపేర్ ను అంగన్వాడీ కేంద్రానికి ఫ్యాన్లు సచివాలయానికి గడ్డి కోత మిషన్ ను అందజేశారని తెలిపారు. అనంతరం గడ్డి కోత మిషన్ పనితీరును పరిశీలించారు కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రజలకు మెరుగైన వసతులు కల్పిస్తున్నామని త్రిపురారి తరుణ్ తన సంపాదనలో కొంత భాగాన్ని సమాజానికి అందిస్తూ మానవత్వాన్ని చాటుకోవడం అభినందనీయమని బండి రామకృష్ణ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ డివిజన్ ఇంచార్జ్ రామగాని రత్నరావు జనసేన పార్టీ నాయకులు, గడ్డంరాజు మహమ్మద్ సమీర్, పినిశెట్టి వేణుగోపాల్, కొండమేస్త్రి, విన్నకోటశ్రీకాంత్,నరహరశెట్టి రామ్ జ్యోతి, మంత్రి పృధ్వి, కొలపల్లి గణేష్, పలనియప్ప రెడ్డి కోటి ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి ఉపాధ్యాయులు సచివాలయ ఉద్యోగులు సిబ్బంది కూటమి నాయకులు డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.

## నగరంలో తాగునీటి సమస్యపై చర్యలు తీసుకోవాలి



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మచిలీపట్నంలో తాగునీటి సమస్యపై మేయర్ చిటికెన వెంకటేశ్వరమ్మ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజలకు కనీసం తాగునీరు సౌకర్యం కూడా కల్పించలేని దీనస్థితిలో ఉంది అని మచిలీపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో తాగునీటి సరఫరా సక్రమంగా జరగక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నీరు సరైన సమయానికి రాకపోగా, వచ్చిన నీరు కూడా పురుగులు,మురుగు వాసనతో వస్తుండటంపై నగర ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఐదు,పది నిమిషాలపాటు మాత్రమే నీరు రావడం వల్ల కుటుంబాల అవసరాలు తీరక సమస్యలు మరింత తీవ్రంగా ఉందని చిటికెన వెంకటేశ్వరమ్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ యం వెంకటేశ్వరమ్మ, కార్పొరేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

## బంటుమిల్లిలో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ

**బంటుమిల్లి మేజర్ న్యూస్:** స్మార్ట్ కార్డులను మంగళవారం బంటుమిల్లి పంచాయతీ సచివాలయం వద్ద స్థానిక సర్పంచ్ సుజ్ఞానం కృష్ణవేణి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఆధునిక సాంకేతిక (క్యూఆర్ కోడ్) తో కలిగిన ఈ రేషన్ స్మార్ట్ కార్డు సంక్షేమ పథకాలకు, గుర్తింపు కార్డుగా వినియోగించుకోవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక విఆర్ఓ ప్రసాద్, రేషన్ డీలర్ దాసరి. సుందర్ కుమార్, కూటమి నాయకులు నజీర్, ఎండి బాజాన్, ర్యాలీ. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మట్టి గణపతిని పూజిద్దాం.. పర్యావరణాన్ని పరిరక్షిద్దాం




**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మట్టి గణపతిని పూజిద్దాం పర్యావరణాన్ని పరిరక్షిద్దాం అని రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర పిలుపునిచ్చారు. వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని పర్యావరణ హితం కోసం వాసు దేవా ఫ్రెండ్ సర్కిల్, వి న్యూస్ ఆధ్వర్యంలో వినాయకుని ప్రతిమలు, వినాయకవ్రత పుస్తకాల పంపిణి కార్యక్రమం మంగళవారం జరిగింది. స్థానిక రామా నాయుడు పేట సెంటర్లోని వాసుదేవ మెడికల్ అండ్ జనరల్ స్టోర్స్ దగ్గర ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మంత్రి కొల్లు రవీంద్ర ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పర్యావరణాన్ని కాపాడటానికి కృషి చేయాలనీ పేర్కొన్నారు. నానాటికీ పెరుగుతున్న కాలుష్యాన్ని తగ్గించేందుకు పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని అందుకు తగ్గట్టుగా మట్టి వినాయకుని ప్రతిమలను తమ పూజలలో వినియోగించాలని వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని చేపట్టిన వాసుదేవ మెడికల్స్ అధినేత పోలిశెట్టి లీల వెంకట ప్రసాద్ని అభినందించారు. ఈ కార్యక్ర మంలో వి న్యూస్ ఎడిటర్ టి ప్రేమ్ నాథ్, రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి బచ్చుల బోసు, మాజీ ఛైర్మెన్ బాబా ప్రసాద్, నగర తెదేపా అధ్యక్షుడు లోగిశెట్టి వెంకట స్వామి, హసీంబేగ్ , బ్రహ్మానంద శాస్త్రి, జిల్లా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అధ్యక్షుడు నారాయణ బట్టు, నగర కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అధ్యక్షుడు ఉదయగిరి సురేష్, సెక్రటరీ మాదిరెడ్డి అంజి బాబు, పురోహితులు తంగిరాల కుమార్, వాసుదేవ అధినేత పోలిశెట్టి ప్రసాద్, భోగిరెడ్డి దుర్గా రావు, పవన్, శేఖర్, రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో మట్టి వినాయకుల పంపిణీ



**నందిగామ, ఆగస్టు 26, మేజర్ న్యూస్ :** పర్యావరణ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో మంగళవారం నందిగామ గాంధీ సెంటర్ లో రామిరెడ్డి శ్రీధర్ ఆధ్వర్యంలో వివిధ రకాల విత్తనాలతో కలిపి తయారుచేయించిన 4850మట్టి వినాయకుల విగ్రఃలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్డిఓ కె. బాలక్రిష్ణ, నందిగామ ఎంపిడిఒ శ్రీనివాస్,మునిసిపల్ కమిషనర్ లోవ రాజు, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మల్లెంపాటి ప్రసాద్, కాకతీయ స్కూల్ అధినేత కాపా రవింద్ర నాథ్, లయన్స్ క్లబ్ సభ్యులు మందడపు సీతారామయ్య, డాక్టర్ మహేంద్ర, చల్లా గాంధీ, డాక్టర్ చిన్న, రామకృష్ణ స్కూల్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామిరెడ్డి శ్రీధర్ మాట్లాడుతూ గత 25 సంవత్సరాలుగా మట్టి వినాయకుల పంపిణీ జరుగుతుందని తెలిపారు. గత రెండు సంవత్సరాలుగా వివిధ రకాల విత్తనాలతో ప్రత్యేకంగా తయారు చేయించిన విగ్రహాల పంపిణీ చేశామని తెలిపారు. ప్రకృతి నుండి ఎన్నో తీసుకుంటున్నామని, ఎన్నో అనుభవిస్తున్నామని, ప్రకృతి కాపాడవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వినాయక చవితి ప్రకృతి సిద్ధమైన పండుగ అని పేర్కొన్నారు. ప్లాస్టర్ పారిస్ విగ్రహాలు వాడటం వల్ల జీవరాసులు నీటిని ప్రకృతిని పక్షులకి హాని కలక్కుండా ఉండాలని వివరించారు. ఆర్డిఓ బాలకృష్ణ మాట్లాడుతూ పాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలు వాడటం వల్ల, కలర్ విగ్రహాలు వాడటం వల్ల భవిష్యత్తులో జరగబోయే కలుషితం కారణం అవుతుందని తెలిపారు. మట్టి విగ్రహాలు వాడి విగ్రహాలు వాడి అలాగే మా ఇంట్లో కూడా మట్టి వినాయకుని వాడతానని రానున్న కాలంలో 100% మట్టి విగ్రహాలు వాడే విధంగా ఉండాలని తెలియజేశారు. 25 సంవత్సరాలు పంపిణీ చేస్తున్న శ్రీధర్ ని అభినందించారు. మునిసిపల్ కమిషనర్ లోవరాజు మాట్లాడుతూ ప్రకృతి గురించి మాట్లాడి ప్లాస్టర్ ఆఫ్ పారిస్ వాడవద్దు అని తెలిపారు. భావితరాలను కాపాడాలని సహజసిద్ధమైన వినాయకుని పండగని జరుపుకోవాలని మట్టి విగ్రహాలు వాడాలి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, పట్టణ ప్రముఖులు, సేవా సంస్థల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పేదవాడి గుండె చప్పుడు సహాయ ఫౌండేషన్



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మదర్ తెరిసా స్ఫూర్తితో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు గర్భిణీ స్త్రీలకు వృద్ధులకు 15 రూపాయలకే భోజనం కార్యక్రమాన్ని సహాయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసి రెండు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మంగళవారం బుట్టాయిపేట పల్లపోతు సర్వేశ్వరరావు అన్నదాన సత్రంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కృష్ణాజిల్లా డిసిఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ మచిలీపట్నం మార్కెట్ యార్డ్ చైర్మన్ కుంచె నాని, మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, సహాయ ఫౌండేషన్ లీగల్ చైర్మన్ లంకిశెట్టి బాలాజీ సహాయ ఫౌండేషన్ చైర్మన్ ఉస్మాన్ భాష,కాళీ బేకరీ కోటి మహిళా విభాగం నాయకురాళ్ళు కోన వెంకటేశ్వరమ్మ, బడుగు ఉమా తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి రామకృష్ణ మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా కొన్ని వేల మంది పేదలకు 15 రూపాయలకే భోజనం పెట్టి వారి ఆకలి తీర్చడం ఆదర్శప్రాయమని అన్నారు. ప్రతి ఒక్కరూ తమ సంపాదించిన దాంట్లో కొంత శాతం సమాజానికి ముఖ్యంగా పేద వాళ్ళకి అందించాలని అన్నారు.మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్ మాట్లాడుతూ మచిలీపట్నంలో అన్ని స్వచ్ఛంద సంస్థల కంటే సహాయ ఫౌండేషన్ విభిన్న సేవా కార్యక్రమాలతో ముందుంటుందని అన్నారు. రక్తదాన శిబిరాలు రోగులకి మందులు అందించడం పేదలకు సహాయం అందించడం ద్వారా మచిలీపట్నం పెడన నియోజకవర్గ లలో సహాయ ఫౌండేషన్ ప్రజలకు మరింత చేరువైందని అన్నారు. మార్కెట్ యార్డ్ చైర్మన్ కుంచె నాని మాట్లాడుతూ మచిలీపట్నంలో లక్ష మొక్కలు ఉచితంగా పంపిణీ చేసి నగరాన్ని గ్రీన్ సిటీగా మార్చడానికి సహాయ ఫౌండేషన్ నాంది ప్రస్తావన చేసిందని అన్నారు.

సహాయ ఫౌండేషన్ లీగల్ అడ్వైజర్ లంకిశెట్టి బాలాజీ మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా కృష్ణా జిల్లా కలెక్టర్ చే ఉత్తమ సేవా సంస్థగా గుర్తింపు పొందిన సహాయ ఫౌండేషన్ రాబోయే రోజులలో రాష్ట్రస్థాయిలో గవర్నర్ చేత ప్రశంస అందుకోబోతున్నదని అన్నారు. సహాయ ఫౌండేషన్ ద్వారా మహిళలకు ఉచితంగా టైలరింగ్ పేద విద్యార్థులకు కంప్యూటర్ ట్రైనింగ్ పిల్లలకు వేసవిలో వివిధ కోర్సులలో ఉచిత శిక్షణ తరగతులు ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు. సంస్థ చైర్మన్ ఉస్మాన్ భాష మాట్లాడుతూ ఇప్పటివరకు 1900 సేవా కార్యక్రమాలు చేశామని ఎందరో దాతల సహకారంతో ప్రతిరోజు సుమారు 150 మందికి ఉచితంగా, 15 రూపాయలకి భోజనం అందిస్తున్నట్లు తెలియజేశారు. ఎ విధమైన అద్దె లేకుండా సహాయ పౌండేషన్ కు బిల్డింగును ఉచితముగా ఇచ్చిన పల్లపోతు కృష్ణను వక్తలు అభినందించారు. అనంతరం మదర్ తెరిసా 115వ జయంతి కార్యక్రమాన్ని పూలమాలతో ఘనంగా నిర్వహించి కేకు కట్ చేసి పేదలకు ఉచితంగా భోజనాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో సహాయ ఫౌండేషన్ కార్యవర్గ సభ్యుడు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ హితమైన మట్టి గణనాథుని పూజిద్దాం..



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** పర్యావరణ హితమైన మట్టితో చేసిన గణనాథులను పూజిద్దామని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు పిలుపునిచ్చారు. మదర్ థెరిసా ఛారిటబుల్ ట్రస్టు నిర్వాహకురాలు కోయ సుధ, శ్రీ రేణుక ఎల్లమ్మ త్రిశక్తి పీఠం ఆధ్వర్యంలో మట్టితో రూపొందించిన వినాయక విగ్రహాలను స్థానిక ఎమ్మెల్యే కృష్ణప్రసాదు మైలవరంలో పంచాయతీ కార్యాలయం వద్ద మంగళవారం పంపిణీ చేశారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ ముందుగా అందరికీ వినాయకచవితి శుభాకాంక్షలు తెలిపారు. పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఇలా ఎకో ఫ్రెండ్లీ వినాయకులను ప్రోత్సహిస్తే మనం కచ్చితంగా నీటి కాలుష్యాన్ని చాలావరకు నియంత్రించవచ్చన్నారు. వివిధ రకాల రంగులు, రసాయనాలతో తయారుచేసిన వినాయక ప్రతిమలను నీటిలో నిమజ్జనం చేయడంతో జల కాలుష్యం ఏర్పడుతుందన్నారు. దీంతో పర్యావరణానికి ముప్పు వాటిల్లుతుందన్నారు. వాతావరణం, నీటి కాలుష్యం కాకుండా అందరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. మైలవరం పట్టణంలో గత ఆరేళ్ళ నుంచి ప్రతి ఏడాది మట్టి గణపయ్య విగ్రహాలను పంపిణీ చేస్తున్న మదర్ థెరీసా చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకురాలు కోయ సుధను, స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులు, హిందూ ధార్మిక సంస్థల నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందించారు. అందరి సమిష్టి కృషితో ప్రజల్లో క్రమేపీ పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెరిగిందన్నారు. ప్రకృతికి నష్టం కలిగించే పదార్థాలతో కాకుండా మట్టితో తయారు చేసే విగ్రహాలను వినియోగించాలన్నారు. ఈ వినాయక చవితి సందర్భంగా విఘ్నాలు తొలగి అందరికీ శుభాలు కలగాలని ఆకాంక్షించారు. ఎన్డీఏ కూటమి నేతలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభోత్సవానికి నోచుకోని, గత ప్రభుత్వంలో నిర్మించిన నూతన వంతెన నిర్మాణం





**నాగాయలంక ఆగస్టు 26 మేజర్ న్యూస్ :** నాగాయలంక మండలం ఏటి మొగ గ్రామంలో క్రిష్ణా డెల్టా ఆధునీకరణ నిధులతో పంట కాలువ పైన,చిన్న కమ్మవారి పాలెం, పెద్ద కమ్మ వారి పాలెం, గుల్లలమోత, గ్రామాలకు (త్రాగునీరు సాగునీరు,ప్రవహించు) నూతనముగా వంతెన నిర్మాణము చేసినారు. గతములో ఈ ప్రదేశము లోని వంతెన కొంత భాగము పడి పోవుట చేత, వంతెనపై నుండి తీర ప్రాంత ప్రజలకు, నడిచేటి బస్సులు, వాహనదారులకు, ఇబ్బంది లేకుండా,నది గర్భములో గల దీవులకు,ఎదురు మెండి,నాచు కుంట, బ్రమ్మయ్య మూల,కమ్మవారి చెఱువు, గ్రామలకు పోవురహదారి మార్గము, నూతన వంతెన పై నుండి రవాణా సౌకర్యములు లేక తీర ప్రాంత ప్రజలు,వాహనదారులు, నీరు ప్రవహించక, నూతన వంతెన అక్రమణకు గురి అగుట, నూతన వంతెనకు వెళ్ళే దారిలో అడ్డంగా, సమీప ప్రాంత నివాసస్తులు వారి సొంత వాహనములు వంచిన మార్గములోనూ వాటిపైన ఉంచుట చేత దీవి ప్రాంత ప్రజలు ఇబ్బందులు గురి అవుతున్నారు.ఎన్నిసార్లు మార్లు సంబంధిత ఇరిగేషన్ డిపార్ట్మెంట్ అధికారులకు తెలియ జేసినను, గాని సమస్య పరిష్కారం కావడం లేదని తీర ప్రాంత ప్రజలు ఆవేదన వ్యక్త పరుచు తున్నారు ఇప్పటికైనా మేల్కొని తీరప్రాంత ప్రజలకు త్రాగునీరు సాగునీరు సక్రమముగా,అందించి,సంబంధిత, శాఖ డిపార్ట్మెంట్, అధికారులను, రహదారి సౌకర్యము కల్పించి సమస్య పరిష్కరించ మని కోరుతున్నారు.



### ఘనంగా మదర్ థెరిస్సా జయంతి వేడుకలు

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** నోబుల్ అవార్డు గ్రహీత మానవతా మూర్తి భారత రత్న మదర్ థెరిస్సా జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు నియోజక వర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త సింహాద్రి రమేష్ బాబు ఆదేశాల మేరకు, మంగళవారం మదర్ తెరిసా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు వైసిపి పంచాయతీ రాజ్ విభాగం కృష్ణా జిల్లా అధ్యక్షులు సింహాద్రి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న,మంచి పనికి మించిన పూజ లేదు..మానవ సేవే మాధవ సేవ అని నమ్మి తన జీవితాన్నీ మొత్తం సేవకే అంకితం చేసి మానవత్వానికి మించిన సంపద లేదు మనిషికి మరణం ఉంటుంది గానీ. మంచితనానికి మరణం ఉండదు అన్న నోబెల్ అవార్డు గ్రహీత, మానవతామూర్తి, భరతరత్న మదర్ థెరిస్సా అన్నారు మండల జడ్పీటీసీ చింతలపూడి లక్ష్మీనారాయణ(లచ్చి), వైసిపి ప్రచార విభాగం రాష్ట్ర కార్యదర్శి గాజుల జయగోపాల్, మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ రేపల్లె శ్రీనివాసరావు,మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ నజీర్ భాష,వైసీపీ నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు చింతలపూడి బాల భాస్కర్ రావు,వైసీపీ సీనియర్ నాయకులు గరికిపాటి కృష్ణారావు,యాసం శ్రీనివాసరావు, సత్యనారాయణ,దాసీనేని శ్రీనివాసరావు,గరికిపాటి ఆంజనేయులు,కొండవీటి నాగరాజు,చక్రధర్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

### రేషన్ కార్డులు పంపిణీ చేసిన ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ కోట వీరబాబు

**నందిగామ, ఆగస్టు 26, మేజర్ న్యూస్:** చందర్లపాడు మండల కేంద్రంలో తహశీల్దార్ వారి కార్యాలయంలో కొత్త రేషన్ కార్డులు నాగార్జున సాగర్ ఎడమ కాలువ ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ కోట వీరబాబు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమములో మండల పార్టీ అధ్యక్షుడు మేకల సుధాకర్, సొసైటీ అధ్యక్షుడు కట్టా అప్పారావు,జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి బొందల రామకృష్ణ, డిప్యూటీ తహశీల్దార్ల, రవికుమార్, శివ, ఆర్ ఐ శ్రీనివాసరావు స్కీమ్ కమిటీ అధ్యక్షుడు మన్నెం సాంబశివరావు, వీఆర్వోలు పాల్గొన్నారు

### పాఠశాలల్లో ఒకరోజు ముందే చవితి వేడుకలు



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** హిందువుల తొలి పండుగ వినాయక చవితి వేడుకలు పాఠశాలల్లో ఒకరోజు ముందుగానే ప్రారంభమయ్యాయి. పండుగ రోజు విద్యార్థిని విద్యార్థులు చేయవలసిన ఏర్పాటులను పాఠశాలలో ఉపాధ్యాయులు వారికి వివరించి మట్టి విగ్రహాలు ఏర్పాటు చేయడం కాలుష్య రహితంగా నిమజ్జనం చేయడం ఎలా అనే విషయాలపై అవగాహన కల్పించారు. మంగళవారం స్థానిక విద్యానికేతన్ టాలెంట్ హై స్కూల్లో విద్యాసంస్థల డైరెక్టర్ వి లంకమ్మ ప్రసాద్ విద్యార్థులతో మట్టి వినాయక విగ్రహాలను తయారు చేయించి చవితి పూజా కార్యక్రమాలు నిర్వహించి ప్రతి ఒక్కరూ మట్టి విగ్రహాలనే పూజించాలని కాలుష్యాన్ని తగ్గించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని వినాయక పూజా కార్యక్రమాలు నిర్వహించి గణపతి నిమజ్జనోత్సవం చేశారు. అవనిగడ్డ భవిత సెంటర్లులో ఐ ఈ ఆర్ పి నాగదుర్గ ఆధ్వర్యంలో వినాయక చవితి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లలకు పండుగ యొక్క విశిష్టతను తెలియజేసి వారికి తెలిసే విధంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుజాత పాల్గొనగా భవిత విద్యార్థుల తల్లిదండ్రులు ఎం ఆర్ సి సిబ్బంది తదితరులు పాల్గొని పండుగ విశిష్టతను తెలియజేశారు.

### మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ

**మొవ్వ మేజర్ న్యూస్ :** పర్యావరణ పరిరక్షణలో భాగంగా వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని మొవ్వ వి ఎస్ ఆర్ డిగ్రీ అండ్ పీజీ కళాశాల ఏకో క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థినీ విద్యార్థులు బంక మట్టి వినాయక విగ్రహాలను తయారు చేసి మంగళవారం కళాశాల పరిసర ప్రాంత నివాస గృహాల వారికి అందించారు. ఈ సందర్భంగా పర్యావరణాన్ని కాపాడుకోవాలని మట్టి వినాయక విగ్రహాలను పూజించాలని అధ్యాపకులు విద్యార్థులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా. కె.ఆర్. మంజుల, అధ్యాపకులు డాక్టర్ఎం. అనిల్ కుమార్ పలువురు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

### డిస్ట్రిక్ట్ ఎలక్షన్ గోడౌన్‌కు పటిష్ట భద్రత



**ఎన్‌టీఆర్ జిల్లా, ఆగస్టు 26, మేజర్ న్యూస్ :** డిస్ట్రిక్ట్ ఎలక్షన్ గోడౌన్‌కు పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగిందని, అనునిత్యం అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు సాధారణ తనిఖీలలో భాగంగా విజయవాడ రూరల్ గొల్లపూడిలోని ఈవీఎం, వీవీప్యాట్లను భద్ర పరిచే డిస్ట్రిక్ట్ ఎలక్షన్ గోడౌన్‌ను మంగవారం జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. సీసీ కెమెరాల పనితీరు, అగ్ని మాపక దళ పరికరాల ఏర్పాటను పరిశీలించారు. అనంతరం పర్యవేక్షణ రిజిస్టర్‌లో సంతకం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) మార్గదర్శకాలకు అనుగుణంగా ఈవీఎం, వీవీప్యాట్లను భద్రపరుస్తున్న డిస్ట్రిక్ట్ ఎలక్షన్ గోడౌన్‌ను ఎప్పటికప్పుడు క్షుణ్ణంగా తనిఖీ చేసి సమగ్ర నివేదికను అందించడం జరుగుతుందన్నారు. గోడౌన్ వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ సీసీ కెమెరాల పర్యవేక్షణతో గట్టి నిఘా ఉంచాలన్నారు. తనిఖీ ప్రక్రియలో డీఆర్‌వో ఎం.లక్ష్మీనరసింహం, వై రామయ్య( టీడీపీ), వై. ఆంజనేయరెడ్డి, (వైఎస్ఆర్‌సీపీ) కలెక్టరేట్ ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ అధికారులు ఉన్నారు.

### రైతులకు రైతు నేస్తం చెక్కుల పంపిణీ



**కోడూరు మేజర్ న్యూస్:** మండల పరిధిలోని కోడూరు, లింగారెడ్డి పాలెం, వి కొత్తపాలెం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘంలోని రైతులకు స్థానిక కేడీసీసీ బ్యాంకు కార్యాలయం వద్ద రైతు నేస్తం చెక్కుల పంపిణీని నిర్వహించారు. రైతులకు ఆయా పిఎసిఎస్‌లో సొసైటీ చైర్మన్లు చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ ఎం వెంకటేశ్వర్లు, కోడూరు, వి కొత్తపాలెం, లింగారెడ్డి పాలెం పిఎసిఎస్ అధ్యక్షులు పూతబోయిన కరుణ్ కుమార్, రేపల్లె పిచ్చేశ్వరరావు, కోట సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

### నేడు మట్టి గణపతి విగ్రహాలను ఉచిత పంపిణీ



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా మెలగాలని కోరుతూ ప్రతి ఎంత మట్టి వినాయక ప్రతిమలను మాత్రమే వినియోగించాలని పర్యావరణ ప్రేమికులు కోరుతున్నారు. మంగళవారం స్థానిక ముత్తూట్ కార్ ఉద్యోగులు ఉచితంగా మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేశారు. బుధవారం వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని ఉదయం అవనిగడ్డ లోని పలు ప్రాంతాలలో మట్టి విగ్రహాలను భక్తులకు ఉచితంగా పంపిణీ చేయనున్నారు. కోర్టు సెంటర్లోని కంచి కామాక్షి అమ్మవారి కాంప్లెక్స్‌లోని చైల్డ్ హుడ్ సేవా సంస్థ కార్యాలయం వద్ద మట్టి గణపతి విగ్రహాలను, వినాయక వ్రతకల్పం పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు అధ్యక్షులు మత్తి శ్రీనివాసరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. బస్టాండ్ సెంటర్లో కొల్లిపర బదరీ వెంకటనారాయణ మెమోరియల్, ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో శ్రీ శారదా మొబైల్స్, శారద మెడికల్ అండ్ జనరల్ స్టోర్ వద్ద మట్టి గణపతి విగ్రహాలను ఉచితంగా అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మట్టి గణపతినే పూజిద్దాం నీటి కాలుష్యాన్ని అరికడదాం అని ప్రతి ఒక్కరూ దీక్ష భూనీ మట్టి గణపతి విగ్రహాలనే పూజించాలని కోరారు.

### బొమ్మారెడ్డి సీతారామి రెడ్డి పార్థివ దేహానికి నివాళులార్పించిన ఎంపీపీ లక్ష్మి తిరుపతమ్మ

**జి.కొండూరు మేజర్ న్యూస్ :** కోడూరు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బొమ్మారెడ్డి కృష్ణ రెడ్డి తండ్రి సీతారామి రెడ్డి అనారోగ్యంతో మృతి చెందగా వారి పార్థివదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులార్పించిన జి. కొండూరు మండల ఎంపీపీ వేములకొండ లక్ష్మి తిరుపతమ్మ ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వంగూరి ప్రసాద్, ఎంపీటీసీ సభ్యులు రామారావు, మైలవరం పంచాయతీ రాజ్ విభాగం అధ్యక్షులు పసుపులేటి రమేష్, గ్రామ పార్టీ అధ్యక్షులు గుడిపూడి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## ఘనంగా మదర్ తెరిసా జయంతి వేడుకలు



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** మైలవరంలో మదర్ థెరిసా జయంతి సందర్భంగా మైలవరం సెంటరులో మంగళవారం ఆమె విగ్రహానికి పూలమాలు వేసి నివాళులు అర్పించి,కేక్ కట్ చేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించిన మదర్ థెరీసా చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షురాలు కోయసుధ, సభ్యులుఈ సందర్భంగా సుధ మాట్లాడుతూ విశ్వమాతసమానత్వమే మన సరిహద్దు అంటూనిజ జీవితంలో ఆచరించి చూపినఆదర్శ భారతరత్నం మదర్ థేరిస్సాయని,దిక్కులేని అనాధలను దివ్యాఅంగులనుఅనాధ వృద్ధులనుఅక్కున చేర్చుకునివారి జీవితాలకు భరోసాను కల్పించినమానవతావాది మదర్ థేరిస్సాయనిమానవసేవే మాధవసేవప్రార్ధించే పెదవుల కన్నాసాయం చేసే చేతులు మిన్న అంటూ కష్టజీవుల కడగండ్లను కడతేర్చినకరుణామయి మదర్ థేరిస్సాఅని అమె అన్నారుఈ కార్యక్రమం లో వంగూరు రమేష్ బాబు,సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామివారి నిత్య న్నదానానికి విరాళం



**జగ్గయ్యపేట, ఆగస్టు 24, మేజర్ న్యూస్ :** తిరుమలగిరి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో జరుగుచున్న నిత్యాన్నదాన పథకమునకు జగ్గయ్యపేట వాస్తవ్యులు లంక పాండురంగరావు సామ్రాజ్యం దంపతులు వారి కుమారులు రూ. 50,116/- రూపాయలు విరాళముగా అందజేసినారు. దాతలకు ఆలయ అర్చకులు తిరునగరి రామకృష్ణమాచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ప్రసాదములు, శేష వస్త్రములు అందజేయడం జరిగినదని ఆలయ సహాయ కమీషనర్, కార్యనిర్వహణాధికారి నూతక్కి వెంకట సాంబశివరావు, దేవాలయ పాలకమండలి కమిటీ చైర్మన్ కొమరగిరి భరద్వాజ్, పాలకమండలి సభ్యులు తెలిపారు.

## కొమ్మారెడ్డి స్కూల్‌లో ఘనంగా వినాయక చవితి వేడుక



**బంటుమిల్లి మేజర్ న్యూస్:** వినాయక చవితి వేడుకను ప్రీ ప్రైమరీ ఇంచార్జ్ పి. వెంకట లక్ష్మి ఆధ్వర్యంలో ప్రీ ప్రైమరీ విద్యార్ధులచే మంగళవారం ఘనంగా నిర్వహించారు. వివిధ రకాల పండ్లు, ఫలహారాలు తీసుకుని వచ్చి వినాయకుని పూజించారు. మట్టి వినాయకుని పూజిద్దాం- పర్యావరణాన్ని కాపాడుదాం అనే నినాదంతో మట్టి వినాయక విగ్రహాలు చేయమని విద్యార్ధులను ప్రోత్సహించడం జరిగింది. శివుడు, పార్వతి, వినాయకుడు, కుమారస్వామి వేషాలు ధరించి చిన్నారులు అందరిని ఆకట్టుకున్నారు. పాఠశాల డైరెక్టర్ కొమ్మారెడ్డి కిషోర్ వారందరికి మెమెంటోలను బహుకరించి అభినందించారు. పాఠశాల డైరెక్టర్ కొమ్మారెడ్డి కిషోర్ మాట్లాడుతూ విద్యార్ధులు, తల్లిదండ్రులు విధిగా మట్టి వినాయకుని పూజించాలని, యువత అత్యంత ఉత్సాహంగా వినాయక చవితి వేడుకల్లో పాల్గొన్న గాని నిమర్జన సమయంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు. విద్యార్ధులకి వినాయక చవితి శుభాకాంక్షలు తెలియచేశారు.ఈ కార్యక్రమంలో స్కూల్ సెక్రెటరీ, కరెస్పాండెంట్ కె. యస్.వి.జి.శోభ యంగ్ డైరెక్టర్ కొమ్మారెడ్డి చైతన్య, వైస్ ప్రిన్సిపాల్ కొమ్మారెడ్డి హరణి, స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఎన్.శ్రీనివాసరావు, కె. శ్రీనివాస రావు, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్ధులు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన అధికారులు



**పామర్రు ఆగస్టు 26 మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన పామర్రు లో గల ప్రైవేట్ ఎరువుల దుకాణాలను మంగళవారం అధికారులు తనిఖీ చేశారు. ఒకవైపు రైతులు యూరియా కోసం రోడ్లు ఎక్కుతున్న తరుణంలో పై అధికారుల సూచనల మేరకు మండలాల్లో అధికారులు ఈ తనిఖీలను చేపట్టారు. దీనిలో భాగంగా పామర్రు ఎస్సై వి.రాజేంద్రప్రసాద్, మండల వ్యవసాయ అధికారిణి వి.శివ నాగరాణి, రెవెన్యూ సిబ్బంది కలిసి దుకాణాలలో తనిఖీలు చేశారు. ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు రైతులకు సక్రమంగా ఎరువులు అందించాలని ఈ సందర్భంగా అధికారులు దుకాణాల యజమానులకు విజ్ఞప్తి చేశారు.

# అక్షర కళాశాలలో తెలుగు భాషా దినోత్సవం



**నందిగామ, ఆగస్టు 26, మేజర్ న్యూస్:** తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా, చైతన్య దీపిక సంస్థ ఆధ్వర్యంలో తెలుగు భాష, సంస్కృతిని ప్రోత్సహించేందుకు "తెలుగు భాషా సాంస్కృతిక సారథి కార్యక్రమం అక్షర జూనియర్ కాలేజ్ కళాశాల ప్రాంగణంలో చిక్కుళ్ళ రాఘవ మాస్టర్ అధ్యక్షతన, చిరుమామిళ్ళ గాయత్రి, పి.నాగజ్యోతి, అబ్బూరి రాజు, జొన్నలగడ్డ గోవిందు, సురేష్ బాబు మొదలైన న్యాయనిర్ణేతలు బృంద సహకారంతో నిర్వహించారు. ఈ సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కెవిఆర్ కళాశాల విశ్రాంత తెలుగు అధ్యాపకులు డా. లగడపాటి సంగయ్య మాట్లాడుతూ మాతృభాషలో విద్య అనేది నాణ్యమైన విద్యాభ్యాసానికి కీలకమైన అంశం. మాతృభాషలో విద్యాభ్యాసం విద్యార్థుల మెరుగైన జ్ఞాన పరమైన పురోగతికి, సమగ్ర వ్యక్తిత్వ వికాసానికి దోహదం చేస్తుంది. కానీ, నేటి సమాజంలో విద్య, ఉద్యోగ, వైజ్ఞానిక అవసరాల కారణంగా మన మాతృ భాష అయిన తెలుగు భాష యొక్క ప్రాముఖ్యత తగ్గుతూ వస్తోంది. ఈ పరిస్థితులలో, తెలుగుభాషను కాపాడుకోవడం, దాని ఆవశ్యకతను విద్యార్థులకు తెలియజెప్పటం అత్యంత అవసరం అని అన్నారు. అందుకోసం, తెలుగు భాష దినోత్సవం సందర్భంగా, చైతన్య దీపిక సంస్థ ఆధ్వర్యంలో తెలుగు భాష, సంస్కృతిని ప్రోత్సహించేందుకు "తెలుగు భాషా సాంస్కృతిక సారథి - 2025" అను కార్యక్రమం నిర్వహించటం శుభ పరిణామం అన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. న్యాయ నిర్ణేతలకు జ్ఞాపికలు అందజేశారు.ఈ కార్యక్రమములో భాగంగా తెలుగు భాషకు సంబంధించిన పలు రకాల పోటీలలో నందిగామ పట్టణంలోని సుమారు 15 పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.వాక్పథ విన్యాసం (వక్తృత్వం) అను పోటీలో నందిగామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి ఎస్. నవనీత్ మొదటి స్థానం, శ్రీ విద్య హై స్కూల్ విద్యార్థి ఆర్ సాత్విక్ రెండవ స్థానం సాధించారు.వ్యాస రచనా శిల్పం-1 అను పోటీలో నందిగామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని ఏ మేఘన మొదటి స్థానం, డాలోస్ పాఠశాల విద్యార్థిని సాహితీ ప్రజ్ఞ రెండవ స్థానం సాధించారు.వ్యాస రచనా శిల్పం -2 అను పోటీలో ఏ వి ఆర్ పి యం స్కూల్ విద్యార్థిని తోయిబా తస్నీం మొదటి స్థానంలో, కాకతీయ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ విద్యార్థిని దీక్ష రెండవ స్థానంలో నిలిచారు.పద్య మంజరి అను పోటీలో కాకతీయ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ విద్యార్థిని శ్రీ హర్ష మొదటి స్థానంలో, కాకతీయ అపోలో విద్యాసంస్థల విద్యార్థిని బి. జాహ్నవి రెండవ స్థానంలో నిలిచారు.శతక సాధన అను పోటీలో కాకతీయ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ విద్యార్థి శివ మొదటి స్థానంలో, శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థిని డి శ్రావణి రెండవ స్థానంలో నిలిచారు.తెలుగు ప్రశ్నాకేళి (క్విజ్) అను పోటీలో శ్రీ విద్య హై స్కూల్ విద్యార్థులు మొదటి స్థానం, ఏవిఆర్పియం లిటిల్ ఏంజెల్స్ స్కూల్ విద్యార్థులు రెండవ స్థానం సాధించారు.అధిక బహుమతులు పొందిన పాఠశాలల జాబితాలో కాకతీయ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ మొదటి స్థానంలో, శ్రీ విద్య హై స్కూల్ రెండవ స్థానంలో, నందిగామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మూడో స్థానంలో నిలిచాయి. అందులకు గాను సంబంధిత పాఠశాలల తెలుగు ఉపాధ్యాయులను సత్కరించారు.ఈ కార్యక్రమంలో చైతన్య దీపిక సంస్థ అధ్యక్షులు మాదాసు సత్యనారాయణ, ఉపాధ్యక్షులు చనుమోలు లెనిన్ కుమార్, మానస, నిర్వాహకులు దాసరి రామకృష్ణ, అన్నం సతీష్, బాణాల సతీష్, రాజ్యలక్ష్మి, విజయ్ సాయి, పోసాని రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## తాడంకి, గురజాడలలో పొలం పిలుస్తోంది నిర్వహణ



**పమిడిముక్కల ఆగస్టు 26 మేజర్ న్యూస్ :** పమిడిముక్కల మండల పరిధిలోని తాడంకి, గురజాడ గ్రామాలలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు ఆయా గ్రామాల్లోని రైతు సేవా కేంద్రాలను సందర్శించారు. వ్యవసాయ సహాయ సంచాలకులు సునీల్ ఈ కార్యక్రమంలో పాల్గొని రైతులకు పలు సూచనలను అందించారు. ప్రస్తుతం యూరియాకు ప్రత్యామ్నాయంగా నానో యూరియాను వరి పైరుకు స్ప్రే రూపంలో అందించవలసిందిగా సూచించారు. ప్రతి రైతు తమ రైతు సేవా కేంద్ర పరిధిలో గల గ్రామ వ్యవసాయ సహాయకులు ద్వారా తప్పనిసరిగా పంట నమోదు చేయించుకోవాలన్నారు. వరి రకము ఏ పంట వేశారో నమోదు చేసుకోవాల్సిందిగా కోరారు. అనంతరం గురజాడలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘంలో ఎరువుల విక్రయాలకు సంబంధించిన బిల్లు పుస్తకాలను, రికార్డులను పరిశీలించారు. ప్రతి ఒక్క రైతుకు ఎరువులు కొనుగోలు చేసిన వెంటనే బిల్లు తప్పనిసరిగా ఇవ్వవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి గణేష్ రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారి సునీల్ గవాస్కర్, ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్ కొండేటి సత్యనారాయణరావు గ్రామ వ్యవసాయ సహాయకులు సుజాత, శేఖర్, పలువురు రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా బాబురావు జన్మదిన వేడుకలు



**పమిడిముక్కల ఆగస్టు 26 మేజర్ న్యూస్:** పమిడిముక్కల మండలం తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు, మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు లింగమనేని బాబురావు 60వ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. వీరంకిలాకులో జరిగిన ఈ కార్యక్రమంలో పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పాల్గొని బాబురావు తో కేక్ కట్ చేయించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి ఎంతో కాలంగా సేవలందిస్తున్న బాబురావు ఆయురారోగ్యాలతో శతమానం భవతి అనే విధంగా శత సంవత్సరాల వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ వేడుకలలో కృష్ణాజిల్లా తెలుగు యువత అధ్యక్షుడు దండమూడి చౌదరి, మాజీ ఎంపీపీ మోటూరి వెంకటసుబ్బయ్య, తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు నన్నపనేని వీరేంద్ర, చోరగుడి గ్రామ సర్పంచ్ కందిమళ్ళ పూర్ణకుమారి, కందిమళ్ళ సుబ్రహ్మణ్యేశ్వర రావు, మొవ్వ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోనేపూడి శివరామయ్య, పాలకవర్గసభ్యుడు యెండూరి పిచ్చేశ్వరరావు, కొల్లిపర బాబి, జనసేన పార్టీ నాయకులు నరాల శెట్టి వెంకట విజయ్ తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో తెలుగుదేశం, జనసేన పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొని బాబురావు కు శుభాకాంక్షలు తెలిపారు.

# వినాయక చవితి నవరాత్రుల్లో సూచనలు పాటించాలి



**ఏ.కొండూరు, మేజర్ న్యూస్ :** వినాయక చవితి నవరాత్రిఉత్సవాలను శాంతియుతంగా, భక్తిశ్రద్ధలతో విజయవంతంగా నిర్వహించేందుకు గణేష్ ఉత్సవ కమిటీలు, భక్తులు పలు సూచనలు పాటించాలని ఎస్సై చల్లా కృష్ణ పేర్కొన్నారు. ఏ కొండూరులో మంగళవారం ఎస్సై చల్లా కృష్ణ విలేకరులతో మాట్లాడుతూగణేష్ మండపాలను ఏర్పాటు చేసుకునే వారు ముందుగా కమిటీని ఏర్పాటు చేసుకొని బాధ్యత తీసుకోవాలన్నారు.పబ్లిక్ ప్రదేశాలలో మండపాలు ఏర్పాటు చేసేవారు సంబంధిత పంచాయతీ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలనివ్యక్తిగత స్థలాలలో విగ్రహాలు పెట్టేవారు యజమాని అనుమతి తీసుకోవాలన్నారు. మండపాలు, విగ్రహాలు ఎక్కడ ఏర్పాటు చేసినా ప్రజలకు, ట్రాఫిక్‌కి ఎటువంటి ఆటంకం కలిగించరాదన్నారు.మైకులు, సౌండ్ బాక్స్‌లకు డీఎస్పీ అనుమతి తప్పనిసరని డీజే లకు అనుమతి లేదన్నారు.. రాత్రి 10 గంటల తర్వాత ఎటువంటి కార్యక్రమాలు జరపరాదని తెలిపారు.హుండీలు, విలువైన వస్తువులు ఉంచినట్లయితే పూర్తి బాధ్యత కమిటీ ఇదేననివిద్యుత్ కనెక్షన్ కోసం విద్యుత్ శాఖ అనుమతి తీసుకొని, షార్ట్‌సర్క్యూట్ ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు.ఇతర మతాల వారికి, ప్రార్థనా మందిరాలకు ఇబ్బంది కలగకుండా చూడాలని తెలిపారు.విభేదాలు రాకుండా శాంతి కమిటీలు ఏర్పాటు చేసుకోవాలన్నారు.సాంస్కృతిక కార్యక్రమాల పేరుతో అశ్లీల నృత్యాలు, రికార్డింగ్ డాన్సులు, ఇతర అనుచిత కార్యక్రమాలు జరపరాదన్నారు. ఉల్లంఘించినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయి అన్నారు.భక్తులకు ఇబ్బంది కలగకుండా క్యూ లైన్లు, బారికేడ్లు ఏర్పాటు చేయాలన్నారు.అగ్ని ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలనినిమజ్జన ఊరేగింపుల సమయంలో మద్యం సేవించడం, శాంతిభద్రతలకు భంగం కలిగించడం వంటివి చేయరాదన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.ఊరేగింపు తేదీలు, కార్యక్రమ వివరాలు ముందుగానే పోలీసులకు తెలియజేయాలని వాహనాల డ్రైవర్ల ఆధార్ కాపీలు, వివరాలు ఇవ్వాలన్నారు.మండపాల ఏర్పాటు వివరాలు, నిబంధనలు పాటిస్తామన్న నోటరీ పత్రం పోలీస్ స్టేషన్‌లో సమర్పించాలని తెలిపారు.పై సూచనలు పాటించడం ద్వారా గణేష్ నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా, సాఫీగా, భక్తిశ్రద్ధలతో జరుగుతాయని ఏ కొండూరు పోలీస్ వారి తరపున విజ్ఞప్తి చేయడం జరిగిందన్నారు.

# కూటమి ప్రభుత్వం రైతుల పక్షపాతి



**గుడ్లవల్లేరు ఆగస్టు 25 మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వం రైతుల పక్షపాతి అని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, ఎంపీ వల్లభనేని బాలసౌరి అన్నారు. గత వైసిపి అసమర్థ పాలనలో అన్నదాతలు దగాకు గురయ్యారని అన్నారు. గుడ్లవల్లేరు మండలంలో అన్నదాత సుఖీభవ విజయోత్సవ ర్యాలీ 100 ట్రాక్టర్లతో ఘనంగా జరిగింది. ర్యాలీలో నియోజకవర్గ పరిధిలోని రైతన్నలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గుడ్లవల్లేరు నుండి కౌతవరం వరకు జరిగిన ర్యాలీలో ఎంపీ బాలసౌరి, కూటమి నేతలతో కలిసి ఎమ్మెల్యే వెనిగండ్ల రాము స్వయంగా ట్రాక్టర్ నడుపుతూ ఉత్సాహంగా పాల్గొన్నారు. ర్యాలీలో పాల్గొన్న రైతులు కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతూ నినాదాలు చేశారు. ర్యాలీలో భాగంగా మార్గమధ్యలోని స్వర్గీయ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, సర్దార్ గౌతు లచ్చన్న, వంగవీటి మోహనరంగా, ఎన్టీఆర్ విగ్రహాలకు ఎమ్మెల్యే రాము కూటమి నాయకులు నివాళులు అర్పించారు. అనంతరం కౌతవరం వాటర్ వర్క్స్ వద్ద మచిలీపట్నం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ నిధులు రూ.17.50 లక్షలతో నూతనంగా నిర్మించిన మైక్రో వాటర్ ఫిల్టర్ ను ఎమ్మెల్యే రాము, ఎంపీ బాలశౌరి ప్రారంభించారు. అనంతరం ఎంపీ, ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తోందని అన్నారు. ఇచ్చిన హామీ మేరకు అన్న దాత సుఖీభవ నిధులు విడుదల కావడం సంతోషకరమన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో అన్నదాతలు దగాకు గురయ్యారన్నారు. గిట్టుబాటు ధర కల్పించడంతో పాటు ఎరువుల వ్యవహారంలో నిర్లక్ష్యంగా వ్యవహరించింద న్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నుంచి అన్ని వర్గాలకూ సంక్షేమ పథకాలు అందిస్తుందని వెల్లడించారు. విత్తనాల పంపిణీ నుంచి ఎరువులు, సాగునీరు తదితర విషయాల్లో రైతులకు మేలు చేసే విధంగా చర్యలు చేపడుతోందని తెలిపారు. సూపర్ సిక్స్ పథకాల అమలులో కూటమి ప్రభుత్వం సఫలీకృతమైందన్నారు. వైకాపా నేతలు విద్వేష రాజకీయాలకు పాల్పడుతున్నా చలించకుండా ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధికి సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలో కూటమి ప్రభుత్వం దిగ్విజయంగా ముందుకు సాగుతుందని ఎమ్మెల్యే రాము, ఎంపీ బాలశౌరి పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, జనసేన ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, గుడ్లవల్లేరు టిడిపి అధ్యక్షులు కొసరాజు బాపయ్య చౌదరి, కూటమి పార్టీల నాయకులు సాయన పుష్పావతి, వల్లభనేని బాబురావు,జంగం మోహన్ రావు, కొప్పినేని శేషవేణి, జగన్మోహన్రావు, మల్లిపెద్ది సుబ్రహ్మణ్యం,తోట చిన్నారి, వల్లపనేని వెంకట్రావు, అట్లూరి దిలీప్, పొట్లూరి రవికుమార్, వెనిగళ్ళ నాగేశ్వరరావు, వీరమాచినేని శివప్రసాద్, వల్లపనేని రంగబాబు, పోలవరపు వెంకటరావు, బొప్పన్న శివప్రసాద్, వాసే మురళి, బుర్ర ప్రశాంత్, వెంకటేశ్వరరావు, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## మొబైల్ షాప్‌ల సమస్యలు పరిష్కరిస్తా



**విజయవాడ, మేజర్ న్యూస్:** గుంటూరు మొబైల్ ఓనర్స్ అండ్ టెక్నీషియన్స్ అసోసియేషన్‌లో కొత్తగా ఎన్నికైన సెల్ బాబుని గుంటూరులో విజయవాడ ఎన్టీఆర్ కాంప్లెక్స్ ఏ1 మొబైల్స్ ప్రొప్రైటర్ సునీల్ మర్యాదపూర్వకంగా కలిశారు. మొబైల్ షాప్‌ల సమస్యలు పరిష్కరిస్తానని కొత్తగా ఎన్నికైన మొబైల్ ఓనర్స్ అండ్ టెక్నీషియన్స్ అసోసియేషన్ సెల్ బాబు హామీ ఇచ్చారు. ఈ నేపథ్యంలో ఏ1 మొబైల్స్ ఎండి సునీల్ సెల్ బాబుకి సన్మానం చేశారు. ఈ నెల 25న జరిగిన ఎన్నికల్లో అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా, సెక్రటరీగా బాధ్యతలు చేపట్టిన వారిని సత్కరించుకోవడం తమకెంతో సంతోషంగా ఉందని ఏ1 మొబైల్స్ ఎండి సునీల్ తెలిపారు. తమకు ఎప్పుడు అండగా ఉంటు, మొబైల్ రంగంలో తమకు తోడుగా నిలిచిన సెల్ బాబుకి కృతజ్ఞతలు తెలిపారు.

## వినాయక మట్టి విగ్రహాల పంపిణీ



**జి.కొండూరు, మేజర్ న్యూస్ :** మండలం చిననందిగామలో పంచాయతి ఆఫీసు వద్ద మదర్ థెరీసా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మట్టి వినాయక ప్రతిమలను గ్రామ సర్పంచ్ ధనేకుల శ్రీకాంత్,గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మన్నం వెంకట్రావులు ముఖ్య అతిధులుగా పాల్గొని ప్రారంభించారు. చినారులకు,మహిళలకు పంపిణీ చేయడమైనది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ లో భాగంగా ప్రతిసంవత్సరం కోయసుధ అనేక గ్రామలలో ఇలా ఉచితంగా పంపిణీ చేయడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమం లో ఈలప్రోలు వెంకటేశ్వరరావు, వెలగపూడి శ్రీమన్నారాయణ,మదర్ థెరీసా ట్రస్ట్ సభ్యులు నలజాలదీప,రుక్మిణి,పార్వతీ, మహిళలు పాల్గొన్నారు.

## జ్యోతిర్మయి విద్యానికేతన్‌లో ఘనంగా వినాయక చవితి సంబరాలు



**జగ్గయ్యపేట, ఆగస్టు 26, మేజర్ న్యూస్ :** రామ్, రాబర్ట్, రహీం ఏక్ హై అనే భిన్నత్వంలో ఏకత్వం తెలియజేసేందుకు సర్వ మతాల ధర్మం ఒక్కటే అన్న నినాదంతో విద్యార్థిని విద్యార్థులలో



దాగి ఉన్న కళను వెలికి తీసేందుకు జ్యోతిర్మయి విద్యా నికేతన్ యాజమాన్యం విద్యార్థులకు విఙ్ణేశ్వర స్వామి వారిని తయారుచేసే కార్యక్రమాన్ని చేపట్టింది. చిన్నారులు బాల బాలికలు అందరూ కూడా వారి విజ్ఞానాన్ని ప్రదర్శించి విఘ్నేశ్వర స్వామి వారి విగ్రహాలను తయారుచేసి జై గణేశా జై జై గణేశా అంటూపాఠశాల ఆవరణ అంతా జై వినాయక నినాదాలతో మారుమోగినది. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్, సెక్రటరీ వల్లాపురపు వెంకటబాబు, ఎడ్మిస్ట్రెస్ సులోచనా రాణి,డైరెక్టర్ సాంబశివ జోషి, అరవింద స్వామి,టీచర్స్ఐహెచ్ రాణి,మార్కాపురపువిజయ, జిడుగు సంధ్య,పూజిత, సౌజన్య,జగదీష్, తేరోజమ్మ విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.



## మామిడిలో కోత అనంతరం తీసుకోవాల్సిన చర్యలపై శిక్షణా కార్యక్రమం

**రెడ్డిగూడెం, ఆగస్టు 26, మేజర్ న్యూస్:** మండల పరిధిలో గల రెడ్డికుంట గ్రామంలో డాక్టర్ కే ఎల్ రావు కృషి విజ్ఞాన కేంద్రం వారి ఆధ్వర్యంలో మామిడిలో కోత అనంతరం తీసుకోవాల్సిన చర్యలపై శిక్షణా కార్యక్రమం మంగళవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కెవికె శాస్త్రవేత్త డాక్టర్ కే లక్ష్మీ కళ(ఉద్యాన విభాగం), డాక్టర్ ఐ. వెంకట్ రెడ్డి (విస్తరణ విభాగం), మాట్లాడుతూ మామిడి రైతుల ఎదురుకుంటున్న ముఖ్య సమస్య నల్ల తామర పురుగు,దీని నివారణ కు నీలం అట్టాలు పసుపు అట్టాలు పెట్టుకోవాలి అని అలాగే బయో పెస్టిసైడ్స్ వాడకూడదు అని వాటి బాదులు రసాయన పురుగుమందులు వాడాలి అని సూచించారు. మండల ఉద్యానవ అదికారి బి నరేంద్ర కుమార్ మాట్లాడుతూ మామిడి తోటలలో ఆర్గానిక్ కార్బనం ను పెంచుకోవాలి అని, బాస్వరం తగ్గించుకోవాలి దాని బదులు గా పీఎస్ బీ ని వాడాలి అని,రైతులు పండు ఈగ, పిండి నల్లి నివారణ గురించి అడగగా ఫ్రూట్ ఫ్లై కి మలాథియన్ 2 ఎంఎల్/ లీ ఫ్రూట్ ఫ్లై డబ్బాలు వాడుకోవాలి అని, పిండి నల్లి గుడ్లు చెట్టు పాదులలో పెడుతుంది కాబట్టీ, వేప పిండి భూమిలో వేస్తే సరిపోతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో ఎఫ్ పి ఓ డైరెక్టర్లు పరమేశ్వరావు, కృపరాజు, కొండ, విహెచ్ భూపతి, ఉద్యాన విస్తరణ అధికారి శ్రీ హరి, రైతులు పాల్గున్నారు.

## గుడ్లవల్లేరు ఫార్మసీ అధ్యాపకురాలు, విద్యార్థి విజయం



**గుడ్లవల్లేరు ఆగస్టు 26 మేజర్ న్యూస్:** గుంటూరులోని విజ్ఞాన్ ఫార్మసీ కళాశాలలో ఈనెల 21 నుండి 23 తేదీలలో నిర్వహించిన అంతర్జాతీయ వర్క్ షాప్ నెక్స్ట్ జెన్ బయో కనెక్ట్ 2కె25 లో అసిస్టెంట్ ప్రొఫెసర్ డి లావణ్య, బీఫార్మసీ 4వ సంవత్సర విద్యార్థిని ఎన్ త్రివేణి విజయం సాధించారు. ఈ వర్క్ షాప్ లో డీ లావణ్య ఆల్వరిన్ అనే ఔషధ మోతాదుని కనిపెట్టే పద్ధతులపై ఈ పోస్టర్ని ప్రదర్శించి రెండవ బహుమతిని గెలుచుకుంది. అలాగే ఎన్ త్రివేణి ఈ పోస్టర్ ని ప్రదర్శించి రెండవ స్థానంలో నిలిచింది. విజయం సాధించిన వారికి మోమెంటు, ప్రశంసా పత్రంతో పాటు 500 రూపాయల నగదు బహుమతిని అందించారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ లక్ష్మణరావు తెలిపారు. ఈ సందర్భంగా డి లావణ్యను, ఎన్ త్రివేణిను కళాశాల ప్రిన్సిపాల్ తో పాటు అధ్యాపకులు డాక్టర్ షేక్ అమీనాభి, డాక్టర్ పి రవిశ, డాక్టర్ టి ప్రశాంతి, డాక్టర్ టి బాలకృష్ణ, బి సత్య శ్రీ తదితరులు అభినందించారు.

## గణేశ్ ఉత్సవాలు పర్యావరణ హితంగా జరుపుకుందాం



**గన్నవరం, మేజర్ న్యూస్ :** గన్నవరం పోలీస్ స్టేషన్‌లో మంగళవారం డీఎస్పీ సి.హెచ్. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "మన పండుగలు ఆనందాన్ని పంచడమే కాకుండా ప్రకృతిని కాపాడేలా ఉండాలి. రసాయనాలతో తయారైన విగ్రహాలు నీటిని కలుషితం చేస్తాయి. అందువల్ల ప్రతి ఒక్కరు మట్టి విగ్రహాలను ఉపయోగించడం ద్వారా పర్యావరణానికి మేలు చేయాలి" అని సూచించారు. డీఎస్పీ మరిం తగా మాట్లాడుతూ, పర్యావరణ స్నేహపూర్వక ఉత్సవాలను ప్రోత్సహిం చడంలో పోలీసులు కూడా ముందుండటం సంతోషకరమని, ప్రజలు దీనిని ఆద ర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. గన్నవరం సీఐ శివప్రసాద్ నేతృ త్వంలో ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్ర మంలో ట్రాఫిక్ సీఐ పెద్దిరాజు, ఎస్సై శ్రీధర్, ట్రైనీ ఎస్సై, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు. స్థానిక ప్రజలు కూడా ఈ కార్యక్రమానికి హర్షం వ్యక్తం చేశారు.

# విశాఖపట్నంలో ఒబెన్ ఎలక్ట్రిక్ విస్తరణ

**విశాఖపట్నం మేజర్ న్యూస్ :** స్వదేశీ ఎలక్ట్రిక్ మోటార్ సైకిల్ తయారీ సంస్థ అయిన ఒబెన్ ఎలక్ట్రిక్, ఆంధ్రప్రదేశ్లోని విశాఖపట్నంలో తన 50వ షోరూమ్ సర్వీస్ సెంటర్ను ప్రారంభించడం ద్వారా గణనీయమైన మైలురాయిని సాధించింది. ఈ ఆర్థిక సంవత్సరం చివరి నాటికి దేశవ్యాప్తంగా 150 షోరూమ్లు, సర్వీస్ సెంటర్లను దాటాలనే సంస్థ యొక్క ప్రతిష్టాత్మక దృష్టిని ఈ విస్తరణ నొక్కి చెబుతుందన్నారు. ఈ సంస్థ ఇటీవల విశాఖపట్నం, గుంటూరు (ఆంధ్రప్రదేశ్), రాంచీ (జార?ండ్), జబల్పూర్ (మధ్యప్రదేశ్), అలీఘర్, ఉన్నావ్ (ఉత్తరప్రదేశ్), పాలక్కాడ్ (కేరళ)లలో 15 రాష్ట్రాలు, 37 నగరాల్లో తన ఉనికిని బలోపేతం చేసుకుందన్నారు. ఆధునిక భారతీయ రైడర్ల కోసం రూపొందించిన ఒబెన్ ఎలక్ట్రిక్ యొక్క తదుపరి తరం కమ్యూటర్ మోటార్ సైకిల్ అయిన రోర్ ఈ జెడ్, కొత్తగా ప్రారంభించిన రోర్ ఈజెడ్ సిగ్మా కోసం బలమైన మార్కెట్ డిమాండ్ కారణంగా ఈ వేగవంతమైన విస్తరణ ముందుకు సాగుతోందన్నారు. ఒబెన్ ఎలక్ట్రిక్ వ్యవస్థాపకురాలు సీఈవో మధుమితా అగ్రవాల్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్, స్వచ్ఛమైన చలనశీలతను పెంపొందించడంపై దృష్టి సారించి, మాకు ఒక ముఖ్యమైన మార్కెట్, మా కొత్త విశాఖపట్నం షోరూమ్ తో ఈ పురోగతికి తోడ్పడటం గర్వంగా ఉందన్నారు. అంతర్గత తయారీ, అధిక-పనితీరు ఉత్పత్తులు కస్టమర్ అనుభవంపై లోతైన



దృష్టితో, సైకిల్ యాజమాన్యం కోసం కొత్త బెంచ్‌మార్కర్‌లను ఏర్పాటు చేయడానికి మేము కట్టుబడి ఉన్నాము." అన్నారు. విశాఖపట్నం షోరూమ్ ప్రారంభంతో, ఒబెన్ ఎలక్ట్రిక్ ఈ ఆర్థిక సంవత్సరం నాటికి 150౦ అవుట్లెట్లబలమైన జాతీయ నెట్‌వర్క్‌ను నిర్మించాలనే తన లక్ష్యానికి దగ్గరగా వెళ్తుతోందన్నారు. ప్రతి షోరూమ్కు అంకితమైన సేవా కేంద్రాలు బలమైన కస్టమర్ మద్దతు ఉంటుందన్నారు. గణేష్ చతుర్థి పండుగ నెలను జరుపుకోవడానికి, ఒబెన్ ఎలక్ట్రిక్ మోటార్ సైకిళ్లను కొనుగోలు చేసే వినియోగదారులకు ఖచ్చితంగా బంగారు నాణెం లభిస్తుంది, ఈ ఆఫర్ 15 సెప్టెంబర్ 2025 వరకు అందుబాటులో ఉంటుందన్నారు.

# శ్రీ చైతన్య కృష్ణలంక శాఖలో వినాయక చవితి వేడుకలు





**కృష్ణలంక మేజర్ న్యూస్ :** స్థానిక శ్రీ చైతన్య కృష్ణలంక శాఖలో వినాయక చవితి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.మహాలక్ష్మి మాట్లాడుతూ మన సంస్కృతీ సంప్రదాయాలకు పండుగలు ప్రతికలని, మన తెలుగు వారి పండుగలలో ముఖ్యమైన మొదటి పండుగ వినాయక చవితి. దీనిని "గణేశ్ చతుర్థి" అని కూడా అంటారని పిల్లలకు తెలిపారు. ఈ పండుగ భాద్రపద మంసము శుక్ల చతుర్థి హస్త నక్షత్రమున ఈ పండుగని చేసుకుంటారని, వినాయకుడు తల్లిదండ్రులకు నమస్కరించి ముల్లోకాల్లో అన్ని నదుల్లో స్నానం చేసినంత పుణ్యం సంపాదించాడని, అలాగే పిల్లలు తల్లిదండ్రులకు నమస్కరించి అత్యున్నత శిఖరాలను అదిరోహించాలని తెలిపారు. ఈ పండుగ రోజున మట్టి వినాయకుని, పసుపు వినాయకుని, ఇకో ఫ్రెండ్లీ గణేష్‌ని వాడాలని, ఎందుకంటే పర్యావరణ కాలుష్యాన్ని నివారించడానికి మనమందరం మట్టి వినాయకుని వాడాలని మనకు సందేశాన్ని ఇచ్చారు.

ఎన్ని వైభోగాలతో మనం జీవించినప్పటి అందరూ చివరికి మట్టిలో కలిసిపోతారని ఈ పండుగ యొక్క అర్థం. ఈ కార్యక్రమంలో ఈ.జి.యమ్.యమ్. మురళి కృష్ణ, ఆర్.ఐ.జె. రాజేష్ బాబు, అకడమిక్ కో ఆర్డినేటర్ సి.హెచ్ సురేష్ బాబు, ఇన్ ఛార్జులు, ఉపాధ్యాయులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

# క్యూఆర్ కోడ్ స్మార్ట్ కార్డులతో రేషన్ పంపిణీ సులభతరం

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** క్యూఆర్ కోడ్ సహిత స్మార్ట్ కార్డులతో రేషన్ పంపిణీ సులభతరం అవుతుందని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. మంగళవారం స్థానిక మూడవ వార్డులో గుర్రపు చెరువు దగ్గర రెవిన్యూ శాఖ ఆధ్వర్యంలో తెల్ల రేషన్ కార్డుదారులకు నూతన స్మార్ట్ రైస్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే మండలి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 1.45 కోట్ల కుటుంబాలకు స్మార్ట్ రైస్ కార్డులను అందిస్తున్నట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వంలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సారధ్యంలో రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ స్మార్ట్ రేషన్ కార్డుల జారీ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. వచ్చే నెల 15 వరకు నాలుగు విడతల్లో స్మార్ట్ కార్డుల పంపిణీ జరుగుతుందని తెలిపారు. కొత్తగా దరఖాస్తు చేసుకున్న 6.70లక్షల కార్డుదారులకు కూడా కూటమి ప్రభుత్వం స్మార్ట్ కార్డులు పంపిణీ చేస్తోందని తెలిపారు. క్యూఆర్ కోడ్ కలిగిన స్మార్ట్ రేషన్ కార్డులతో గతంలో ఎదురైన బయో మెట్రిక్, ఐరిష్ సమస్యలు తొలగిపోతాయన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో సీఎం చంద్రబాబు ఈ–పోస్ విధానం అమలులోకి తెచ్చి రేషన్ సరఫరాలో అక్రమాలు అరికట్టేందుకు కృషి చేశారన్నారు. నూతనంగా తెచ్చిన క్యూఆర్ కోడ్ స్మార్ట్ కార్డులతో ఏ నెలలో ఎంత రేషన్, ఏయే సరుకులు తీసుకున్నది వివరాలు కార్డు డేటాలో నమోదై ఉంటాయని తెలిపారు.



ఫలితంగా జాతీయ ఆహార భద్రత చట్టం సమర్ధవంతంగా అమలు చేయడంతో పాటు, రేషన్ సరఫరాలో అక్రమాలు అరికట్టేందుకు అవకాశం కలుగుతుందన్నారు. ఈ సందర్భంగా తెల్ల రేషన్ కార్డుదారులకు క్యూఆర్ కోడ్ సహిత స్మార్ట్ రేషన్ కార్డులను ఎమ్మెల్యే చేతులమీదుగా పంపిణీ ప్రారంభించారు. రేషన్ సరఫరా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, ఎంపీపీ తుంగల సుమతి, డీసీ వైస్ చైర్మన్ బచ్చు రఘునాథ ప్రసాద్, టీడీపీ మండల అధ్యక్షులు యాసం చిట్టిబాబు, నాయకులు బచ్చు వెంకటనాథ్ ప్రసాద్, గుడివాక శివరావు, బండే రాఘవ, అడపా శ్రీను, మొగల్ మురాద్ బేగ్, షేక్ బాబావలీ తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన హామీలను కచ్చితంగా అమలు చేస్తున్న కూటమి ప్రభుత్వం

**నందిగామ, ఆగస్టు 26, మేజర్ న్యూస్:** పట్టణం వ్యవసాయ మార్కెట్ కమిటీ యార్డులో మంగళవారం నాడు స్త్రీ శక్తి కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెదేపా అంగన్వాడీ, డ్వాక్రా సంఘ రాష్ట్ర అధ్యక్షులు ఆచంట సునీత, నియోజకవర్గ పరిశీలకులు బచ్చుల సుబ్రమణ్యం బోస్,ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య హాజరయ్యారు.మొదటగా స్త్రీ–శిశు సంక్షేమశాఖ వారు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను విప్, ఎమ్యెల్యే తంగిరాల సౌమ్య పరిశీలించి, అక్కడి మహిళలతో పరస్పర చర్చలు జరిపారు. అనంతరం మాట్లాడిన తంగిరాల సౌమ్య రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మహిళా పక్షపాతి అని వివరించారు. వైసీపీ పాలనలో జగన్మోహన్ రెడ్డి రూ.1000ల పెన్షన్ పెంచడానికి ఐదేళ్లు సమయం తీసుకున్నప్ప టికీ, చంద్రన్న కూటమి ప్రభుత్వం ఏర్పడగానే ఒకేసారి 1000 రూపాయలు పెంచారని గుర్తుచేశారు.అలాగే "తల్లికి వందనం" పథకం ద్వారా కుటుంబంలో ఎంతమంది పిల్లలు ఉంటే వారందరికీ 15,000 రూపాయలు లభించేలా చేసిన ఘనత చంద్రబాబు నాయుడుని పేర్కొన్నారు. ఒక మైనారిటీ కుటుంబానికి చెందిన 14 మంది పిల్లలందరికీ తల్లికి వందనం పథకం ద్వారా సహాయం అందిందని ఉదాహరణగా చెప్పారు.డ్వాక్రా వ్యవస్థ ద్వారా కోటి మంది మహిళలకు శక్తివంతమైన వేదికను అందించిందీ, సూపర్ సిక్స్ పథకాల ద్వారా సంక్షేమం, అభివృద్ధి రెండింటినీ సమానంగా ముందుకు తీసుకువెళున్నారని విప్, ఎమ్యెల్యే తంగిరాల సౌమ్య తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో ఉన్నా, చంద్రబాబు నాయుడు అభివృద్ధిని, సంక్షేమాన్ని జోడెడ్లుగా నడిపిస్తున్నారని కొనియాడారు. అలాగే మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందజేసిన విషయం గుర్తుచేశారు.కార్యక్రమం ముగింపు సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ,రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం మహిళలతో కలిసి ఫోటో సెషన్‌లో పాల్గొని వారిని అభినందించారు.నందిగామ పట్టణంలో జరిగిన ఈ స్త్రీ శక్తి కార్యక్రమం మహిళా



శక్తి ప్రతిభను ప్రతిబింబించడమే కాకుండా, ప్రభుత్వ సంక్షేమ పథకాల విజయాన్ని కూడా చాటిచెప్పింది. స్త్రీ శక్తి కార్యక్రమములో చిన్నారుల నృత్య ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది అలానే కళాశాల విద్యార్థినులు కూటమి ప్రభుత్వం తల్లికి వందనం అమలు చేస్తున్న విధానాన్ని కొనియాడారు. మొత్తం కార్యక్రమంలో సభ ప్రాగణంలో ఏర్పాటు చేసిన ఉచిత బస్సు, గ్యాస్ సిలిండర్ సూపర్ సిక్స్ హామీల నమూనాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో లాల్ బహుదూర్ లెఫ్ట్ కెనాల్ ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ కోట వీరబాబు, కంచికచర్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ కోగంటి వెంకట సత్యనారాయణ బాబు, నందిగామ మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి, వివిధ హోదాల చైర్మన్లు, వైస్ చైర్మన్లు,విద్యార్థినులు,మహిళలు, క్లస్టర్ యూనిట్ ఇన్చార్జిలు, కూటమి నేతలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## సుధాకర్స్ ఐడియల్ స్కూల్‌లో అంగరంగ వైభవంగా వినాయక చవితి

**కృష్ణలంక, మేజర్ న్యూస్ :** స్థానిక సుధాకర్స్ ఐడియల్ స్కూల్ లో వినాయక చవితి వేడుకలను విద్యార్థిని విద్యార్థులతో కలిసి ఉపాధ్యాయులు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. కార్యక్రమాల్లో భాగంగా నిర్వహించిన పూజా కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా ప్రిన్సిపాల్ రామకోటేశ్వరరావు, చైర్మన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పూజా కార్యక్రమానికి హాజరైన విద్యార్థుల తల్లిదండ్రులకు, టీచర్లకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రామకోటేశ్వరరావు మాట్లాడుతూ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు పండ్లు, పూలతో అలంకరించి మట్టి వినాయకుని పూజించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ సుధాకరరెడ్డి, టీచర్లు, చిన్నారుల తల్లిదండ్రులు, పాల్గొన్నారు.

## మండలి వెంకట కృష్ణారావు వేడుకలు



**నాగాయలంక ఆగస్టు 23 మేజర్ న్యూస్ :** శతజయంతి వేడుకలలో భాగంగా, నాగాయలంక గ్రామంలో షిర్డీ సాయి బాబా దేవస్థాన సమీపంలోని దివిసీమ ఆణిముత్యం మండలి వెంకట కృష్ణారావు విగ్రహానికి, అవనిగడ్డ గ్రా మానికి చెందిన, చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ. అధ్యక్షులు యాసం చిట్టిబాబు పూలమాల వేసి నివాళి అర్పించినారు. శత జయంతి వేడుకల కమిటీ ఆధ్వర్యంలో 23వ,రోజు జరిగిన కార్యక్రమంలో భావదేవరపల్లి సర్పంచ్ మండలి ఉదయ్ భాస్కర్ డీసీ చైర్మన్ బండ్రెడ్డి నాగమల్లికార్జునరావు జనసేన సెంట్రల్ ఆంధ్రజోన్ సభ్యులు బండ్రెడ్డి హరి, బర్రెంకుల పిఏ సిఎస్ అధ్యక్షులు శ్రీనివాసరావు, నాగాయలంక పిఏసిఎస్ సభ్యులు తాడేపల్లి పాపారావు గుడివాక.శివరావు, మాదివాడ అర్జున్ రావు, రేమాల బాబూ రావు, ముమ్మారెడ్డి సురేష్ తలసల శివశంకర్ బండ్రెడ్డి బోసు, తలశిల స్వర్ణలత, మెండు లక్ష్మణరావు, భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు, గుడివాక శివాజీ, షేక్ జానీ, మండలి వెంకట కృష్ణారావు అభిమానులు, పెద్దలు కూటమి నాయకులు విచ్చేశారు.

## తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మదర్ తెరిసా జయంతి వేడుకలు

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** భారతీయులచే అమ్మ అని పిలిపించుకున్న మహోన్నతమైన వ్యక్తి మదర్ తెరిసా అని ఏఎంసీ చైర్మన్ కొల్లూరు వెంకటేశ్వరరావు అన్నారు. మంగళవారం స్థానిక నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మదర్ తెరిసా జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మదర్ తెరిసా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కర్ర సుధాకర్, బండే రాఘవ, పర్చూరు దుర్గాప్రసాద్, మండలి రామ్మోహన్రావు, దాసినేని శ్రీనివాసరావు, అడపా శ్రీను, గుంటూరు వినయ్, మెగావత్ గోపి, జటావత్ శ్రీను, మట్ట విజయప్రసాద్, గాలం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్య నందు

చందర్లపాడు, ఇబ్రహీంపట్నం, మైలవరం, గంపలగూడెం మండలాల్లో పని చేయుటకు విలేకరులు కావలెను.

ఇట్లు ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో

ఫోన్ : 9642 980 999